ISO 9001 COMPANY Sterling
M :9100100959
:9573020870
SRI VENKATESHWARA PUMPS & MOTORS
Authorised Dealers for Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL 9885624338
STOOP TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4, BESIDE OLD POLICE STATION, CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 289, పేజీలు - 08
బుధవారం, జనవరి 31, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## తెలంగాణలో
# బీజేపీ వేవ్.?

### - లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీదే ఆధిక్యం.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ మరో పక్షం రోజుల్లో వచ్చే అవకాశం ఉంది. మే నెలలో ప్రస్తుత సభ పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ చివరి నాటికి ఎన్నికలు పూర్తి చేసేలా ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. మార్చి, ఏప్రిల్ నెలల్లో పోలింగ్ నిర్వహించి, ఏప్రిల్ నెలాఖరుకు ఫలితాలు ప్రకటించేలా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో మూడు ప్రధాన పార్టీలు లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో ఉత్సాహంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల తరహాలో లోక్‌సభ ఎన్నికల్లోనూ ఎక్కువ స్థానాలు కైవసం చేసుకోవాలని చూస్తోంది. ఈమేరకు ఇప్పటికే మంత్రులను లోక్‌సభ నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించారు. ఫిబ్రవరి 2 నుంచి లోక్‌సభ ఎన్నికల శంఖారావం పూరించబోతున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇంద్రవెల్లిలో సభ నిర్వహించారు. దీంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని భావిస్తున్న రేవంత్, లోక్‌సభ ఎన్నికలకు కూడా ఇంద్రవెల్లి నుంచే ప్రచారం ప్రారంభించబోతున్నారు.

**బీజేపీ కూడా సిద్ధం..**

మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ కన్నా ముందే అభ్యర్థులను ప్రకటించేలా కసరత్తు చేస్తున్నారు. మరోవైపు తెలంగాణ నుంచే లోక్‌సభ ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా నిర్ణయించారు. జనవరి 28న ఉమ్మడి మహబూబ్‌నగర్, హైదరాబాద్, కరీంనగర్‌లో పర్యటించాల్సి ఉంది. కానీ, బిహార్ పరిణామాల నేపథ్యంలో వాయిదా పడింది. ఫిబ్రవరి మొదటి వారంలో షా తెలంగాణకు వస్తారని తెలుస్తోంది.

**బీఆర్‌ఎస్ కూడా..**

ఇక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్‌ఎస్ ఇప్పుడు ఉనికి కోసం పాకులాడాల్సిన పరిస్థితి నెలకొంది . ప్రస్తుత లోక్‌సభలో బీఆర్‌ఎస్‌కు 9 మంది సభ్యులు ఉన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వాటిని అయినా నిలబెట్టుకోవాలి. లేదంటే ఆ పార్టీ ఉనికే ప్రశ్నార్థకం అవుతుంది. ఇద్దరు ముగ్గురు గెలిస్తే కేంద్రంలో అధికారంలోకి వచ్చే పార్టీలో చేరుతారు. ఈ నేపథ్యంలో ఎక్కువ సీట్లు గెలిచేందుకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.

6లో

## 24 గంటల
# ఉత్కంఠకు తెర

### - రాంచీలో ప్రత్యక్షమైన ఝార్ఖండ్ సీఎం

- మైనింగ్ లీజుల వ్యవహారంలో సీఎంపై ఆరోపణలు
- పలుసార్లు ఈడీ ముందుకు హాజరైన హేమంత్ సోరేన్
- జనవరి 31లోపు హాజరుకావాలని మళ్లీ నోటీసులు



**రాంచీ (ప్రశ్న న్యూస్)** మైనింగ్ లీజుల వ్యవహారం, భూ కుంభకోణం వంటి కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఝార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మిస్సింగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఓ ప్రకటన విడుదల చేయడం తీవ్ర కలకలం రేగింది. ఈ ప్రచారానికి హేమంత్ సోరెన్ తెరదించారు. రాష్ట్ర రాజధాని రాంచీలో ఆయన ప్రత్యక్షమయ్యారు. బుధవారం విచారణకు

6లో

## ఆ భూములపై రేవంత్
# సర్కార్ ఫోకస్

- బీఆర్‌ఎస్ ఎంపీ పార్థసారథి రెడ్డికి రేవంత్ సర్కార్ షాక్
- 15 ఎకరాల భూకేటాయింపు నిలిపివేత



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్‌ఎస్ ఎంపీ పార్థసారథి రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. హెటెరో సంస్థల అధిపతిగా ఉన్న ఆయనకు ఆస్పత్రి నిర్మాణానికి

6లో

# ఏపీ ఎన్నికల యుద్ధానికి అందరూ రెడీ

### - రాజకీయ పార్టీల స్లోగన్లు రెడీ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల వేడి రాజకీయ పార్టీలను కుదురుగా ఉండనీయండ లేదు. తాను సిద్ధమని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫోటోతో సినిమా పోస్టర్ల మాదిరిగా రాష్ట్రం అంతా వైసీపీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తోంది. జగన్ ప్రచార సభకు సిద్ధం అనే పేరు ఖరారు చేశారు. దీంతో టీడీపీ నేతలు , జనసేన పార్టీ నేతలు కౌంటర్ రాజకీయాలు ప్రారంభించారు. తెలుగుదేశంపార్టీ తాము సంసిద్ధం అని పోస్టర్లు రెడీ చేసి సోషల్ మీడియాలో వదిలింది. జనసేన పార్టీ కూడా మేమూ సిద్ధం అని ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వైసీపీ నేతలు ఏర్పాటు చేసిన చోట పక్కనే ఏర్పాటు చేస్తున్నారు. ఈ పోస్టర్లు, ఫ్లెక్సీలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

**కొత్త పుంతలు తొక్కుతున్న ఏపీ రాజకీయ పార్టీల ప్రచారం**

రాజకీయ పార్టీ ల ప్రచారం కొత్త పుంతలు తొక్కుతోంది. స్ట్రాటజిస్టులు రాజకీయ పార్టీల ప్రచార వ్యవహారాలను పూర్తిగా టేకోవర్ చేసిన తర్వాత క్యాప్షన్ల హడావుడి పెరిగింది. గతంలో ఐ ప్యాక్ టీం రావాలి జగన్ కావాలి జగన్ అనే క్యాప్షన్ ను విస్తృతం గా ప్రచారం చేసింది. అప్పట్లో ఆయన ప్రతిపక్ష నేతగా ఉండటంతో సీఎంగా జగన్ రావాలని ఏపీకి జగన్ కావాలన్నట్లుగా ఈ ప్రచారం చేశారు. మీడియా, సోషల్ మీడియా ఇలా ఎక్కడ

6లో

## గ్రామాల్లో తాగునీటి
# నిర్వహణ పంచాయతీలకే

### - పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి విభాగాలపై సీఎం సమీక్ష



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో వచ్చే వేసవిలో తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. కేవలం గోదావరి, కృష్ణా నదుల నుంచే రాష్ట్రమంతటికీ నీళ్లు ఇవ్వటం కాకుండా, కొత్తగా ఏర్పడ్డ రిజర్వాయర్లను తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు అనుగుణంగా కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు తాగు నీటిని సరఫరా చేయటం సులభమవుతుందని, తక్కువ ఖర్చుతో సాధ్యమవుతుందని అన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, రంగనాయక్ సాగర్ లాంటి కొత్తగా ఏర్పడ్డ రిజర్వాయర్లన్నింటినీ తాగునీటికి

6లో



# ఏపీలో 22 వేల కోట్ల పెట్టుబడులు

### - 5300 ఉద్యోగాలు-ఎస్ఐపీబీ ఆమోదం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఏపీలో వ్యాపార అనుకూల వాతావరణం భారీగా పెట్టుబడుల్ని కూడా ఆకర్షిస్తోంది. సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలో సమావేశమైన పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో భారీ ఎత్తున పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. దీంతో భారీగా ఉద్యోగాలు కూడా రాబోతున్నాయి. ఎన్నికల వేళ రాష్ట్రంలో పలు కీలకమైన ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడులన్నీ కార్యరూపం దాల్చేలా ప్రయత్నాలు చేయాల్సి ఉంది. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం రూ.22 వేల కోట్లతో వచ్చిన పెట్టుబడుల ప్రతిపాదనలకు ఏపీఎస్ఐపీబీ ఇవాళ ఆమోదం తెలిపింది. వివిధ జిల్లాల్లో ఈ పెట్టుబడులు రానున్నాయి. వీటి ద్వారా 5300 ప్రత్యక్ష ఉద్యోగాలు రాబోతున్నాయి. పరోక్షంగా మరింత మందికి ఉపాధి లభించబోతోంది. ఎస్ఐపీబీ ఆమోదం పొందిన ప్రాజెక్టులన్నీ రాయలసీమ జిల్లాల్లోనే రాబోతుండటం మరో విశేషం.వైయస్సార్ జిల్లా చక్రాయపేట వద్ద 400 మెగావాట్లు, సత్యసాయి జిల్లా ముదిగుబ్బవద్ద 1050 మెగావాట్లు,

6లో

## కేసీఆర్ అడిగింది లేదు
# మోదీ ఇచ్చిందీ లేదు

- కేసీఆర్, హరీశ్ రావు, కేటీఆర్ తమ మనుగడ కోసమే కాంగ్రెస్‌పై దాడి చేస్తున్నారని విమర్శ
- బీఆర్‌ఎస్, బీజేపీల కుమ్మక్కు రాజకీయాలు అర్థం చేసుకోవాలని సూచన
- బిల్లా - రంగాలు మోదీని ఏమీ అనడం లేదని వ్యాఖ్య
- విభజన హామీలు నెరవేరలేదన్న రేవంత్ రెడ్డి

6లో




## కొత్త ఎమ్మెల్సీల ప్రమాణస్వీకారానికి
# తెలంగాణ హైకోర్టు బ్రేక్

- కోదండరాం, అమీర్ అలీఖాన్ ల నియామకాన్ని హైకోర్టులో సవాల్ చేసిన బీఆర్ఎస్ నేతలు
- తమ పిటిషన్ తేలేవరకు ప్రమాణ స్వీకారాన్ని నిలిపివేయాలని విజ్ఞప్తి
- యథాతథస్థితిని కొనసాగించాలని హైకోర్టు ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో గవర్నర్ కోటాలో ఎన్నికైన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారానికి అడుగడుగునా బ్రేకులు పడుతూనే ఉన్నాయి. సోమవారం ప్రమాణస్వీకారం చేసేందుకు కౌన్సిల్ హాల్‌కు కోదండరాం, అమీర్ అలీఖాన్‌లు రాగా అక్కడ మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లేరు. చాలాసేపు ఎదురు చూసినా రాకపోవటంతో అసహనంతో వెనుదిరిగారు. ఛైర్మన్ మంగళవారం కచ్చితంగా వస్తారు ప్రమాణ స్వీకారం జరుగుతుందనుకుంటే మళ్లీ హైకోర్టు బ్రేక్ వేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు కొత్తగా నియామకమైన ఎమ్మెల్సీలు ప్రమాణ స్వీకారం చేయించవద్దని ఉన్నత న్యాయస్థానం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది.గవర్నర్ కోటాలో ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అమీర్ అలీఖాన్ ఎమ్మెల్సీలుగా నియమితులైన విషయం తెలిసిందే. కాగా దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ గత జూలైలో బీఆర్ఎస్ మంత్రిమండలి తీర్మానం చేసింది. అయితే ఈ నిర్ణయాన్ని గవర్నర్ తమిళిసై సెప్టెంబర్ 19న తిరస్కరించారు. దీనిపై దాసోజు, కుర్ర సత్యనారాయణలు హైకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ తన పరిధిని అధిగమించారని, మంత్రి మండలికి ఎమ్మెల్సీలను నామినేట్ చేసే హక్కు ఉందని పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు.
ఈ పిటిషన్‌పై పది రోజుల కింద విచారణ జరిగింది. శ్రవణ్, సత్యనారాయణ తరుపు న్యాయవాదులు తమ

6లో

## చేసింది మేమైతే..
# చెప్పుకునేది మీరా?

### - కాంగ్రెస్ సర్కారుపై హరీశ్ రావు ఫైర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి విమర్శలు గుప్పించారు మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు. స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమం 'వంట అయ్యాక గరిటె తిప్పినట్లు'గా ఉందని ఎద్దేవా చేశారు. ఉద్యోగ భర్తీ ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే తమ ప్రభుత్వ ఘనతగా నియామక పత్రాల జారీ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడి చేస్తుండటం దౌర్భాగ్యమని విమర్శించారు. ఫిబ్రవరి 1, 2024న

6లో

# విభజన హామీలు నెరవేర్చండి

### - ప్రధానికి షర్మిల లేఖ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ప్రత్యేకహోదా సహా విభజన హామీలు నెరవేర్చాలని ప్రధాని మోదీకి ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల లేఖ రాశారు. 2014లో ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించినప్పుడు ఏపీ కోసం అనేక హామీలు ఇచ్చారని షర్మిల లేఖలో గుర్తు చేశారు. అయితే బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలుపై పెద్దగా దృష్టి పెట్టలేదన్నారు. పదేళ్లు అయినా విభజన హామీలు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని షర్మిల గుర్తు చేశారు. ప్రస్తుతం ఏపీ దయనీయ స్థితిలో ఉందని తక్షణం సహకారం అందించాల్సి ఉందన్నారు. విభజన హామీలను నెరవేర్చకపోవడం వల్ల ఏపీ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం విభజన హామీల విషయంలో ఎలా మోసం చేసిందనడానికి ప్రత్యేకహోదా అనేది ముఖ్యమైన ఉదాహరణగా కనపిస్తోందన్నారు. ప్రత్యేకహోదా ఇవ్వకపోవడం వల్ల ఏపీ ఇతర

6లో

## కోదండరాం కు అభినందనలు తెలిపిన కిరణ్



తార్నాక (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఉద్యమ రథసారథి తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం కు ముషీరాబాద్ జేఏసీ కన్వీనర్ కిరణ్ కుమార్ కలిసి అభినందనలు తెలిపారు. తార్నాకలోని కోదండమ్మ నివాసంలో ఆయనను కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య, జన సమితి నాయకులు పులిపాటి సుధాకర్, కాకునుడు సుధాకర్, ఈ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రో కోదండరామను సన్మానించిన కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రఎమ్మెల్సీగా నియమితులైన ప్రొఫెసర్ కోదండరామ్ ను ఆయన కార్యాలయంలో కలిసి మలక్ పేట డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి ప్రతినిధి బృందం శాలువా బోకే లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొమ్మిరెల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆయనకు మంత్రి పదవి దక్కడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు .తెలంగాణ రాష్ట్రం సాధించడంలో కోదండరాం ముఖ్య భూమిక పోషించారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ పటేల్ మలక్పేట్ రేవంత్ రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షులు మహ్మద్ గౌస్ మలక్పేట టీ జే ఎస్ అధ్యక్షులు ఇంచార్జ్ లక్ష్మణులు ఆయనను అభినందించిన వారిలో ఉన్నారు.

## ఫిబ్రవరి 16న అఖిల భారత సమ్మెలో అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొనాలి



మంథని( ప్రశ్న న్యూస్) ఐసిడిఎస్, అంగన్వాడి ఉద్యోగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16 జరిగే అఖిలభారత సమ్మెలో మంథని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ ఉద్యోగులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రాజెక్టు కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా జిల్లా మంథని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని కి మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి వనజారాణి జి జ్యోతి, సహాయ కార్యదర్శి టి కృష్ణకుమారి, సిఐటియు నాయకులు బూడిద గణేష్, సందీప్, ప్రాజెక్టు నాయకులు సుగుణ శోభ తదితరులు పాల్గొన్నారు .కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో ఐసిడిఎస్ కు బడ్జెట్ 60 శాతానికి తగ్గిందన్నారు . దీనివల్ల ఐసిడిఎస్ బలహీన పడిన కారణంగా అంగన్వాడీ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు రావడం లేదని వారు పేర్కొన్నారు. టిఏ, డి ఏ లు మొత్తానికి చెల్లించడం లేదని, అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించడం లేదని, నాణ్యమైన ఆహారం ప్రజలకు అందరం లేదని వారు తెలిపారు . ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సులను బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కిందని వారు ఆరోపించారు . ఐసిడిఎస్ ను ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయం చేసిందని, ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జరిగే ఈ సమ్మెలో జిల్లాలోని అంగన్వాడీ ఉద్యోగులందరూ పాల్గొనాలని జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.

## శ్రీ రేణుక మాతా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి తల్లి



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కొల్చారంఆదిశక్తి పరాశక్తి అమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలని గౌడ సంఘం సభ్యులు కోరుకున్నారు . అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలని స్థాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 5 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో సంఘం సభ్యులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో ప్రభాకర్, జూలకంటి సంఘమేశ్వర్, రామకృష్ణ గౌడ్ ,యాదగౌడ్ , రాము,అరుణ్ గౌడ్ ,సత్యనారాయణగౌడ్, శ్రీనివాస్, శేఖర్, సురేష్, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి సహకారం తో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తా,

**మెదక్ ఎమ్మెల్యే డా: మైనంపల్లి రోహిత్ రావు.**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )స్థానిక మున్సిపల్ కార్యాలయం లో సాధారణ సర్వసభ్య సమావేశం లో ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే డా మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ మున్సిపాలిటీలో పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మనుషులకు , కోతులకు ఎవరికి ఇబ్బంది లేకుండా, కోతులను క్షేమంగా అడవిలో వదిలి వెళ్లి రావాలని అధికారులకు తెలిపారు. ముఖ్య మంత్రి సహకారం తో నియోజకవర్గన్ని,మెదక్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్,కౌన్సిలర్స్ లు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సారమ్మకు ఎల్ వో సి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని నియోజకవర్గం లోని మహదేవపూర్ మండలం కిష్టారావుపేట అంబట్ పల్లి కి చెందిన సింగినేని సారక్కకి థైరాయిడ్ క్యాన్సర్ కి సంబంధించిన 25,000 ఎల్ వో సి నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి 25 వేల మంజూరు చేయించి ఆస్పత్రి సహాయకులకు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలియజేసినారు

## ట్రాఫిక్ బారికేడ్లు స్పాన్సర్ చేసిన కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్



మేడారం(ప్రశ్న న్యూస్) జాతర సందర్భంగా కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్ పి డాక్టర్ శభరీష్ కు లక్ష యాభై వేల విలువ గల ఇనుప బారికేడ్లను కోరమండల్ సంస్థ తరపున సీనియర్ జోనల్ మేనేజర్ సజన్ కుమార్ ఎస్పీ కి అందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మేడారం జాతరను విజయవంతంగా నిర్వహించుటకు ముఖ్య విభాగమైన ట్రాఫిక్ నిర్వహణ నిమిత్తం ఒక లక్ష యాభై వేల రూపాయల విలువ గల 15 బారికేడ్లు కోరమండల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అందించడం సంతోషంగా ఉందని పోలీస్ వారికీ సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే సందర్భంగా ఏటూర్ నాగారం ఏఎస్పి సిరిశెట్టి సంకీర్త్ చేతులమీదుగా కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ స్థానిక రైతులకు 10 ద్విచక్ర వాహన హెల్మెట్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవీందర్.కోరమండల్ సీనియర్ జోనల్ మేనేజర్ సజన్ కుమార్.సీనియర్ ఆగ్రోనామిస్ట్ వినోద్. వెంకన్న ఆగ్రోనామిస్ట్. సుమన్ రెడ్డి మార్కెటింగ్ ఆఫీసర్. సి ఐ కిరణ్ పాల్గొన్నారు.

## ఐక్యవేదిక కోఆర్డినేటర్ గా మర్రయి తండా వాసి బాదావత్ సేవలాల్



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ మర్రయి తండా కు చెందిన బాదావత్ సేవలాల్ లంబాడీల ఐక్యవేదిక నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమించి సేవలు పొందాలని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజకుమార్, రాష్ట్ర సమన్వయకర్త గూగులోత్ రమేష్ నాయక్,ఈ కార్యక్రమంలో భాదావత్ సేవాలాల్ మాట్లాడుతూ ఇంత మంచి అవకాశం కల్పించిన మా నాయకులకు మా బంజారా బిడ్డలకు ధన్యవాదాలు నా బంజారా బంధువులకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఎక్కడ ఏ సమస్యలు వచ్చినా నేనున్నాను అని ముందుండే కాట్రాజ్ రవీందర్ నాయక్ కు కృతజ్ఞతలు తెలుపుతూ నన్ను నా జాతి కోసం మరింత బలం ఇచ్చినందుకు మన జాతిలో సేవ చేయటానికి లైవ్ స్టేట్ కమిటీ సభ్యులకు నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు అని బాధవత్ సేవలాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవేందర్ చౌహన్, సరిచంద్ నాయక్, రమేష్ నాయక్, మూడవత్ దేవేందర్ నాయక్, సభావాత్ బ్రహ్మ నాయక్, మలావత్ రమేష్ నాయక్, గుగులోత్ సురేష్ నాయక్, కేతావత్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## బాలకార్మికులకు విముక్తి కల్పించాలి జిల్లా కలెక్టర్ రాజర్షి షా




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మంగళవారం ఐ డి ఓ సి సమావేశమందిరంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమశాఖ సి డిపి ఓ లు , సూపరవైజర్లు , ఎన్జీవో లతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటుక బట్టీలలో , రోడ్ల పై భిక్షాటన చేసే చిన్నరులు , చిన్నారుల అక్రమ రవాణా లను గుర్తించి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పునరావాసం కల్పించాలని , వారి సంక్షేమానికి కృషిచేయాలని అధికారులను ఆదేశించారు . అంగన్వాడీ కేంద్రంలో తనిఖీలు మరియు పిల్లలలో పోషణ లోపం అంశాల పైన, ప్రతి సూపరవైజర్ మరియు సీడీపీఓ లు కచ్చితంగా నెలకి 20-25 అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని ,అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్య లక్ష్మి కి ఎక్కువ మంది హాజరయ్యే విధంగా అవగాహనలు కార్యక్రమములు చేయాలనీ అన్నారు . ఇతర రాష్ట్రం ల పిల్లలని ఖుర్ పోర్టల్ లో నమోదు చేసి, ఎంట్రీ చేసి వారి సొంత రాష్ట్రం కి పంపించి వారి స్థితిగతులను తెలుసుకోవాలన్నారు .పోక్సో కేసులు లో భాగంగా కాంపిన్సేషన్ త్వరగా అందేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు . అల్లాదుర్గ్ లో అక్రమ దత్తత కేసు లో ఒక బేబీని కాపాడి సంగారెడ్డి శిశు గృహములో చేర్పించి న విషయాన్ని శిశు సంక్షేమ అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. రామాయంపేట పరిధి లో 5 సం"రాల అనాథ బాబు ను శిశు గృహమునాకు చేర్పించడం జరిగిందన్నారు . ఈ సమావేశ%శీ% లో అదనపు కలెక్టర్ రమేష్,జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి బ్రహ్మాజీ , సి డి పి ఓ లు, డి డబ్ల్యు ఓ ,ఈఓ పద్మ లత, సూపర్వైజర్ లు , పోషన్ అభియాన్ సిబ్బంది, ఐసిపిఎస్ సిబ్బంది, జిల్లా హబ్ సిబ్బంది, పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కోదండరాం ది కీలక పాత్ర: కీర్తి శ్రీనివాస్



నాచారం (ప్రశ్న న్యూస్) తెలంగాణ (జే.ఏ.సీ.) జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఆచార్య ఎం.కోదండ రాం కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పట్ల తెలంగాణ ఉద్యమకారుడు కీర్తి శ్రీనివాస్, హర్షం వక్తం చేశారు. మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కీర్తి శ్రీనివాస్, మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచార్య కోదండరాం కి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు. కాళోజి నారాయణరావు, ఆచార్య జయశంకర్ ఆశయాలను సిద్ధాంతాలను విలువలను కాపాడుదాం అన్నారు. తెలంగాణ మాలిదాశ ఉద్యమంలో కోదండరాం కీలక పాత్ర వహించరని అన్నారు. అన్ని పార్టీల నాయకులను ఏకం చేసి విద్యార్థి, యువజన ప్రజా సంఘలను ఐక్యం చేయడంలో కోదండరాం సఫలీకృతం అయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పటే లక్ష్యంగా సకల జనులను సబ్బండ వర్గాలను ఏకం చేయడంలో ఘనత ఆయనదన్నారు. ఇలాంటి నేతకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.అదేవిదంగా దొమ్మటి కిరణ్ కుమార్ రావు మాట్లాడుతు తెలంగాణ ఉద్యమంలో ఆచార్య ఎం. కోదండరాం ప్రముఖ పాత్ర వహించారని ఆయనకు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ఎమ్మెల్సీగా నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. నిరుద్యోగులు ఉద్యమకారుల అన్నదాతల ఆకాంక్షలను తెలంగాణ ప్రజల ఆశయాలను నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులో వెంకట్, దసరం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం తేవడమే ఇందిరమ్మ రాజ్యం తేవడం కాంగ్రెస్ లక్ష్యం

**- ఎమ్మెల్యే భూపతిరెడ్డి**





ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ గుడి తాండాలో మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ నూతన గ్రామ పంచాయతీ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సభలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 50 రోజులు అవుతున్న తరుణంలో ఇచ్చిన ఆరు హామీల అమలుపై వచ్చిన తొలి రోజు నుంచి దృష్టి పెట్టి మన సీఎం రేవంత్ రెడ్డి అమలుపరుస్తున్న తరుణంలో మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం ఉచితం కల్పించడం ఇంకా అలానే అన్ని పథకాలు అమలుపరచడానికి కసరత్తు జరుగుతా ఉంది 10 సంవత్సరాలు పాలన చేసిన కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదు ఏ ఒక్క దళితునికి మూడెకరాలు ఇవ్వలేదు ఇలా చెప్పుకుంటూ పోతే భారతమంతా ఉంది చేసేది లేదు బంగారు తెలంగాణ చేస్తామని వారి కుటుంబాన్ని మాత్రం బంగారు కుటుంబంగా మార్చుకున్నారు. ముఖ్యంగా లంబాడాలకు పూర్తి సహకారంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని నిదర్శనం ఇందిరమ్మ రాజ్యం కొరకు ఎస్టీలు ఎస్సీలు తాపత్రయపడ్డారు వారి ఆశలు తీర్చడానికే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని ప్రతి పేదవానికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఆయన అన్నారు. గుడి తండా సర్పంచ్ లింభ్య నాయక్ అధ్యక్షతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, చెలి మెల నరసయ్య, గుడి తండా కాంగ్రెస్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు

# ఈటెల రాజేందర్ అనుచరుల మధ్య వర్గ పోరు

**- ఎవరికి వారు యమునా తీరు అన్నట్లుగా కార్యకర్తలు - ఈటల రాజేందర్ అతి ప్రేమ కార్యకర్తల మధ్య ఆధిపత్యమా.?**

**- మల్కాజిగిరి పార్లమెంట్ టికెట్టు ఈటెల కు వరించేనా.?**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఈటెల రాజేందర్ అభిమానులు కార్యకర్తలు పార్టీ నాయకులు ఎవరికి వారు అన్నట్టుగా వ్యవహరించడం ఈటెల రాజేందర్ కు తలనొప్పిగా మారిందా? ఇటల రాజేందర్ ప్రేమ కార్యకర్తల మధ్య గొడవలకు పెత్తనానికి కారణమవుతుందా? ఈటెల రాజేందర్ కు కార్యకర్తలకు మధ్య ఉన్న ప్రేమ అనురాగం ఎవరికి వారు రాజేందర్ మా మాటే వింటాడు అని కార్యకర్తలు నాయకుల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుందని, దీనివల్ల చాలామంది కార్యకర్తలు ఈటల రాజేందర్ కు దూరంగా ఉంటున్నారని ఈటెల రాజేందర్ ను నమ్ముకుని బిజెపి పార్టీలో చేరితే ఇటు పార్టీలో ఈటెల రాజేందర్ అనుచరుల మధ్య అవమానాలు పడుతున్నామని, ఎటు తేల్చుకోవాలో తెలియక ఈటెల రాజేందర్ అనుచరుల కు అర్థం కాని పరిస్థితిలో ఉన్నారని, ఈటెల రాజేందర్ ను మల్కాజిగిరి పార్లమెంటు నుంచి పోటీ చేయాలని కార్యకర్తలు నాయకులు ఒత్తిడి తేవడంతో ఈటెల రాజేందర్ మాత్రం అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కార్యకర్తలకు ఈటెల రాజేందర్ అభిమానులకు, పట్టరాని సంతోషంతో మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి ఈటెల రాజేందర్ గెలిపించుకుంటామని కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రచారాలు కూడా మొదలు పెట్టారు. తమకు అనుకూలమైన నాయకులతో ఇప్పటికే రాజేందర్ కు పార్టీ టికెట్ ఇస్తే మద్దతు పలకాలని అన్ని పార్టీల నాయకులతో కొంతమంది సీనియర్ నాయకులు చర్చలు జరుపుతున్నారని, కొంతమంది ఈటెల రాజేందర్ అనుచరులు ఆధిపత్య పోరు చేస్తున్నారని వారిని కాదని ఈటెల రాజేందర్ ని కలవనీయకుండా చేస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికల్లో అతి ఉత్సాహమే ఈటెల రాజేందర్ ఓటమి చెందాడని, ఈటల రాజేందర్ వద్ద ఉన్న నాయకులు ఇష్టారాజ్యంగా సీనియర్లతో వివరించడం సీనియర్ పార్టీ నాయకులకు నచ్చడం లేదని ఇప్పటికే చాలామంది సీనియర్ నాయకులు రాజేందర్ దగ్గర కూడా రావడానికి ఇష్టపడడం లేదని కొంతమంది రాజేందర్ విలువలను తగ్గించి మాట్లాడుతున్నారని ఇది ఈటెల రాజేందర్ కు ఈ విషయం తెలియదా అని పార్టీ నాయకులు కార్యకర్తలు గుసగుసలు పెడుతున్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి బిజెపి పార్టీ ఈటెల రాజేందర్ కు అవకాశం కల్పిస్తే బిజెపి పార్టీని ఇక్కడి నుంచి గెలిపించుకుంటామని సీనియర్ నాయకులు, ఈటెల రాజేందర్ వద్ద ప్రస్తావించినట్టు సమాచారం. మల్కాజ్గిరి పార్లమెంటు స్థానానికి చాలామంది బిజెపి సీనియర్ నాయకులు పోటీ పడుతున్న అధిష్టానం మాత్రం ఈటల రాజేందర్ వైపే ముగ్గు చూపుతుందని, మల్కాజ్గిరి పార్లమెంటు నుంచి ఈటెల రాజేందర్ ను గెలిపించుకుంటే కేంద్రమంత్రి అవుతాడని, దేశంలోనే అతిపెద్ద పార్లమెంటు స్థానమైన మల్కాజిగిరి పార్లమెంటు స్థానం నుండి ఈటెల రాజేందర్ పోటీ చేయాలని కార్యకర్తలు అధిష్టానాన్ని, రాష్ట్ర నాయకులను ఇప్పటికే కోరారు. అన్ని కుల సంఘాల నాయకులు ఈటెల రాజేందర్ కు మద్దతు పలుకుతున్నారని మల్కాజిగిరి పార్లమెంటు టికెట్టు ఈటెల రాజేందర్ కు ఇవ్వాలని కార్యకర్తలు నాయకులు కోరుతున్నారు.



## అధికారులందరూ పాల్గొనాలి అందరూ సహకరించాలి



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ నల్ల సారిక హనుమంతు రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం సర్పంచులకు ఆఖరి కావడంతో వారిని శాలువా మెమొంటోలతో ఘనంగా సన్మానించిన ధర్పల్లి ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి విషయానికొస్తే కొన్ని శాఖల అధికారులు ప్రతి సమావేశానికి హాజరు కావడం లేదు వారికి మీడియా ద్వారా ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి ఎన్నిసార్లు హెచ్చరించినా ఫలితం లేకపోయింది కొన్ని శాఖల నుండి హాజరు కాలేదు వారికి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు కాబట్టి ఇప్పుడు నేరుగానే కలెక్టర్ కి ఫిర్యాదు చేసి వారిపై తగిన చర్యలు తీసుకుని ఆయా శాఖల సంబంధించిన ప్రజలకు వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతామన్నారు ఒక ఎంపీపీగా నేను చెబితేనే పనులు అయితాయి అనుకుంటున్నాను జనానికి ఏం సమాధానం చెప్పాలో అర్థం కాక వేలకు వేలు జీతాలు తీసుకుంటూ ప్రజాప్రతినిధుల మాటలు భేకాతరు చేస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ సర్పంచ్ లా ల అందరు ఊరు అభివృద్ధి గురించి మాతో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు ముఖ్యంగా మహిళా సర్పంచులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండ లక్ష్మణ్, ఎమ్మార్వో మాలతి, అన్ని గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొని విజయవంతం చేశారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శంకుస్థాపన

**- ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి**



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో గతంలో కూలిపోయిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఎన్నికల సమయంలో నేను ఎమ్మెల్యేగా మాహాత్మ గాంధీ విగ్రహాన్ని పునర్మించి ప్రారంభించేస్తామని అప్పుడు హామీ ఇచ్చాను అది పూర్తి చేశానని అన్నారు. మొదటగా ధర్పల్లి మండల్ దమ్మన్నపేట గ్రామంలో 47 లక్షల రూపాయల చే నిర్మించే నూతన



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కొబ్బరికాయలు కొట్టి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని దమ్మన్నపేట గ్రామస్తులపై నాకు నమ్మకం ఉంది మీరు ఏది అడిగినా కాదనకుండా చేద్దామనుకునే వచ్చాను కానీ నాకు అందుబాటులో ఉన్న పనులే మీరు అడిగారు కాబట్టి ఇప్పుడు అడిగిన పనులను చేసస్తానని అన్నారు.ఇంకా మీరు అడిగిన పని లేకకుండా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు. ఇప్పుడు టిఆర్ఎస్ నాయకుల పనితీరు పదేళ్లలో ఏ ఒక్కరి కూడా న్యాయం చేయని మీరు మాకు 50 రోజుల్లోనే నిలదీస్తామంటూ అంటున్నారు. ఇంకా కేసీఆర్ సీఎం అవుతారని ఇంకా కలలు కంటున్నారు. ఈమధ్య ఎన్నికలు లేవు ఇలాంటి ఆశలు పెట్టుకోవద్దు ప్రజలు తిరస్కరించారు. ఐదేళ్లపాటు అక్కడే ఉండాలి ప్రజా సమస్యలపై పోరాటం చేయండి తప్పులేదు గెలిచి రెండు నెలలు కూడా కాలేదు ఇప్పుడే ఆ పని చేయలే ఈ పని చేయలే అంటూ ఉంటే ప్రజలు మళ్ళీ కూడా మిమ్మల్ని తిరస్కరిస్తారు మేము ప్రజలకు ఎన్ని పనులు చేయలో అన్ని చేస్తాం ఆశీర్వదించమని తిరుగుతాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు దమ్మన్నపేట సర్పంచ్ కొండ శేఖర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్ , గ్రామ అధ్యక్షుడు నల్ల సుదర్శన్,వీడీసీ చైర్మన్ అతుకుల రాజేందర్, నల్ల శివరాజ్, కళ్ళ చిన్న గంగారం, నాయిడి బక్కన్న, సుదర్శన్ గౌడ్, గరిజాల గంగ బాబు, దొంతజి సతీష్, రాజేశ్వర్, శ్రీధర్, అనుకు, అరవింథ్, నరేష్ ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్ట పైకి ఆటోలను అనుమతించండి: ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) ఆలేర్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ భీర్ల ఐలయ్య యాదాద్రి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈవో రామకృష్ణ రావు కి కొండపైకి ఆటోలని అనుమతించాలని తన లేఖని పంపించారు. తొందర్లో ఆటోలను కొండపైకి పంపాలని ఎమ్మెల్యే చెప్పడం జరిగిందన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరిగుట్ట టౌన్ అధ్యక్షులు బందరపు బిక్షపతి గౌడ్ మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్ ఎరుకల హేమేందర్ గౌడ్ బబ్బూరి శ్రీధర్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్ బిట్టు హరీష్ బాల్ రెడ్డి గుండ్లపల్లి నరసింహ పల్లపు బాలయ్య పాత గుట్ట నవీన్ ఆటోయూనియన్ అధ్యక్షులు గుండు సాయిలు గౌడ్ బాకీ మొగులయ్య దేవేందర్ గౌడ్ కొలనుపాక బాలరాజు సంతోష్ నాగరాజ్ కంసాని శ్రీహరి ఆవుల సత్తయ్య తదితరులు ఆటో డ్రైవర్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి విశాఖపట్నం జిల్లా సర్పంచ్‌ల నిరసన దిక్ష



**పరవాడ** మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీసు ఎదురుగా జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు చింతకాయల సూజాత ముత్యాలు అధ్యక్షతన జరిగిన సర్పంచ్ ల నిరసన దిక్ష లో ముఖ్యఅతిథి గా రాష్ట్ర సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మి ముత్యాలరావు హాజరై రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ల నాణ్యమైన 16 డిమాండ్ లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ నిరసన దిక్షకి హాజరైన సర్పంచ్ లకు ధన్యవాదాలు తెలియజేస్తూ చింతకాయల సూజాత ముత్యాలు ఒక ప్రతిక ప్రకటన విడుదల జేశారు.
గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా 73,74 రాజ్యంగ సవరణ లోని ఆర్టికల్ 243ఱ 11వ షెడ్యూల్లో పేర్కొన్న 29 ,అంశాలలోని ,నిధులు ,విధులు ,అధికారలను తక్షణమే ఇవ్వలని డిమాండ్ చేశారు .గ్రామ పంచాయతీకి రావలసిన ,రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించిన 8629 కోట్లు రూపాయలు నిధులను తక్షణమే గ్రామ పంచాయతీ ఖాతాలోకి జమ చేయాలని డిమాండ్ చేశారు .స్థానిక సంస్థలకు రావలసిన నిధులు మంజూరు చేయకపోతే వచ్చే ఎన్నికలలో వైసీపి ప్రభుత్వానికి మా తడఖా చూపిస్తామని హెచ్చరించారు .ఈ నిరసన కార్యక్రమం లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో గల సర్పంచ్ లు ,ఉప సర్పంచ్ లు ,ఎంపిటీసి లు పాల్గొన్నారు.

## బినామీ పేర్లతో రేషన్ షాపులు కొనసాగిస్తే చర్యలు..

**- లింగాల తహశీల్దార్ ఉమ..**

**నాగర్ కర్నూల్** బినామీ పేర్లతో రేషన్ షాపులు కొనసాగిస్తే చర్యలు. తిస్కుంటననీ లింగాల తహశీల్దార్ ఉమ.. అన్నారు.మంగళవారం లింగాల తహశీల్దార్ కార్యాలయం లో రేషన్ డీలర్ ల సమావేశంలో వారు మాట్లాడుతూ కలెక్టరు అదేసాలనుసరం ఒకరి పేరున ఉన్నటువంటి రేషన్ షాపు మరొక్కరు కొనసాగిస్తే రేషన్ డీలర్ షిప్ రద్దు చేస్తామని అన్నారు. ఎక్కడ కూడా రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా జాగ్రత్తగా ఉండాలనీ కోరారు. సమయపాలన ప్రకారం రేషన్ షాపులు తెరిచి ఉంచాలని. ప్రజల నుండి ఎక్కడ కూడా ఫిర్యాదు అంది న వెంటనే చర్యలు తీసుకుంటానని అన్నారు. ఖాళీగా ఉన్న రేహల్ షాపుల వివరాలు నూతన రేషన్ షాపులకు మీ సేవ లో నమోదు చేసుకునీ తహసిల్దార్ కార్యలయం లో దరఖాస్తుల సమర్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఎం అర్ ఐ సీతా రాం. ఏ ఆర్ ఐ అనిల్ కుమార్. రేషన్ డీలర్ లు రఘు రాములు. కర్ణకర్. యెగ్బల్. ఛంది బాయ్. శంకర. సువర్ణ. శేఖర్. ఏళ్ల గౌడ్. తది తరులు. పాల్గోన్నారు.

## జిల్లా సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యేలు

**- సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు**

**- మంత్రి జూపల్లి కృష్ణారావు...**

**నాగర్ కర్నూల్** నాగర్ కర్నూలు జిల్లా జడ్పీ సర్వ సభ్య సమావేశంలో,జడ్పీ చైర్ పర్సన్ శాంతా కుమారి ఆధ్వర్యం లో నిర్వహించిన జిల్లా సర్వ సభ్య సమావేశం లో.ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు కలెక్టర్ ఉదయ్ కుమార్ , జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ,ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గోన్నారు. మంత్రి మాట్లాడుతూ.ఒక్కో రంగంపై ప్రత్యేక దృష్టి పెడుతూ ప్రణాళికాబద్ధంగా ప్రగతిని సాధిస్తున్నామని అన్నారు.విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, రోడ్లు ? భవనాలు, గ్రామీణాభివృద్ధి తదితర అంశాలపై చర్చలు జరిపారు.జిల్లావ్యాప్తంగా మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు మాట్లాడరు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్, సంబంధిత సిబ్బంది లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో కచ్చితంగా డాక్టర్, ఇంకా సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సభ్యులు అధికారులను కోరారు.ఉపాధ్యాయుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.రైతుబంధు'కు సంబంధించి కొందరు రైతులకు డబ్బులు వారి ఖాతాల్లో పడడం లేదని, సమస్య ఎక్కడ ఉందో పరిష్కరించాలని సభ్యులు కోరారు.రైతుబంధుకు సంబంధించిన డబ్బులు అందరి ఖాతాల్లో పడుతాయి.కాకపోతే, కొంచెం వెనకా.. ముందు జరుగుతుందని, రైతులు కాస్త సంయమనం పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ శాంతా కుమారి, జడ్ పి వైస్ చైర్మన్ బాలాజి సింగ్, అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్,అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాత్రికే సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పరవాడ మండల ఎంపీడీఓకు వీడ్కోలు సత్కార సభ

**- హాజరైన మండల జడ్పీటీసీ,ఎంపీపీ,ఎంపీటీసీలు, సర్పంచ్లు**



**పరవాడ** పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరవాడ మండల అభివృద్ధి అధికారి హేమసుందరరావు సాధారణ బదిలీలు లో భాగంగా ఈస్ట్ గోదావరి బదిలీ అయిన సందర్భంగా పరవాడ మండల పంచాయతీ కార్యదర్శిలు ఆధ్వర్యంలో సోమవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ముఖ్య అతిథిగా పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు పాల్గొని శాలువా తో సత్కరించారు. అదే విదంగా ఇటీవల కాలంలో పరవాడ ఈఓఆర్డి గా పనిచేసి, ప్రమోషన్ తో వెస్ట్ గోదావరి కి ఎంపీడీఓ గా బదిలీ అయిన పద్మజ కి కూడా శాలువా తో వారి చేతుల మీదుగా సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ మండల వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, పరవాడ మండల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మండల ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాపల్లి చెంచు గిరిజన కాలనీలో నీటి ఎద్దడి

**- వ్యవసాయ పొలాలకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్న గిరిజనులు**

**- వారం రోజులైనా పట్టించుకోని అధికారులు**

**- వీటీడీఏ ప్రెసిడెంట్ సలేశ్వరం**

**నాగర్ కర్నూల్** నాగర్ కర్నూలు జిల్లా పద్మనాపల్లి గిరిజన చెంచు కాలనీలో నీటి ఎద్దడి. ఏర్పడి వారం రోజులు గడిచిన ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదని వీటీడీఏ ప్రెసిడెంట్ సలేశ్వరం అవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా లోని లింగాల మండలం లో విలేకర్ల తో వారు మాట్లాడుతూ కాలనీ లో చేతి పంపు. బోర్ కాలి పోయి వారం రోజులు అవుతున్న అధికారులూ పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రతి రోజు వ్యవసాయ పొలాలకు వెళ్లి నీటిని తెచ్చుకుంటు కాలం వెళ్ళ దిస్తున్నమని తెలిపారు. ఇప్పటికైనా ఐటీడీఏ అధికారులు చోరువ తిస్కొని నీటి ఏదది నివారించి నీటిని అందించేందుకు బోర్ మోటార్ బాగు చేయాలనీ కోరారు. కాకుంటే ల మన్న నూర్ ఐటీడీఏ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.



## ఎంఐఎం ఆధ్వర్యంలో ఓవర్సీస్ జాబ్ ఫేయిర్

**హైదరాబాద్** మలక్ పెట్ నియోజకవర్గంలోని ఆఫీసర్ మెస్స్ ఫంక్షన్ హాల్ లో ఎం.ఐ.ఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఓవర్సిస్ జాబ్ ఫెయిర్ ను స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బాలాల ప్రారంభించారు..ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బాలాల మాట్లాడుతూ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఇంటర్వ్యూ లో సెలక్ట్ అయినవారికీ ఐటీసీ అందించే 60రోజులు ఉచితంగా మల్టి స్కిల్స్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణ ఓవర్సిస్ మాన్ పవర్ కంపెనీ సహకారంతో యువతకు విదేశాల్లో ఉచితంగా ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ లు ఎం.ఐ.ఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# పోలీసుల అదుపులో నకిలీ సిఐడి టీం

**హైదరాబాద్** నకిలీ సిఐడి ముఠాను అరెస్టు చేసినట్లు మాదాపూర్ డిసిపి వినీత్ వెల్లడించారు. మంగళవారం అయన మీడియాతో మాట్లాడారు. ఏజేఏ యాడ్స్ అనే అమెరికన్ బేస్డ్ ఐటీ కంపెనీ హైదరాబాద్ కేంద్రంగా విధులు నిర్వహిస్తోంది. ఏపి సిఐడి అధికారుల అంటూ కంపెనీలోకి వచ్చిన పది మంది వచ్చారు అంటూ 27వ తేదీన కంపెనీ డైరెక్టర్ ఫిర్యాదు చేశారు. ఏపీ సిఐడి అధికారుల అంటూ కొంతమంది వ్యక్తులు సంస్థలోకి ప్రవేశించి 10 కోట్ల రూపాయలు డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు చేశాడు. సంస్థలో పనిచేసిన రంజిత్ అని మాజీ ఉద్యోగితో కలసి 9 మంది ఏపీసీఐడీ అవతారం ఎత్తారు. కర్నూల్ డీఐజీ ఆఫీసులో ఎస్సైగా పనిచేస్తున్న సుజన్ తో కలిసి రంజిత్ కుట్రపన్నాడని అయన అన్నారు. మీరు చాలామందికి మోసం చేశారంటూ నకిలీ ఐడి కార్డులను ఐటీ కంపెనీ యజమానికి నకిలీ టీమ్ చూపించింది. ఆఫీసులోకి అక్రమంగా ప్రవేశించి తనిఖీలు నిర్వహించి డివిఆర్ స్వాధీనం చేసుకున్నారు నిందితులు. అరెస్ట్ చేయకుండా ఉండాలంటే 10 కోట్లు ఇవ్వాలంటు డిమాండ్ చేసి చివరికి 2.3 కోట్లకు డీల్ ఫైనల్ చేసుకున్నారు. కంపెనీ డైరెక్టర్ ను కిడ్నాప్ చేసి ఒక హోటల్ కి తీసుకువెళ్లిన నిందితులు, ఆ హోటల్లోనే 10 లక్షలు ట్రాన్స్ఫర్ చేయించుకున్నారు. ఈ ముఠా మొత్తానికి పక్కా ప్లాన్ చేసి అమలు చేసింది ఎస్ఐ సుజన్. డబ్బుల కోసమే ఎస్ఐ సుజన్ ఈ కిడ్నాప్ కేసులో కీలకపాత్ర పోషించాడు. ఏజీఏ యాడ్స్ గత కొన్నేళ్ళుగా ఉద్యోగాలను ఇప్పిస్తుంది. ఏజీఏ యాడ్స్ కు చెందిన దర్శన్, హరిప్రసాద్ లను హోటల్ కు నకిలీ సీఐడీ టీమ్ తీసుకెళ్లింది. డబ్బులు తీసుకున్న తరువాత ముగ్గురిని వదిలేసింది. వారి నుండి బయటపడిన డైరెక్టర్ దర్శన్, పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ కేసులో ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేసారని డీసీపీ తెలిపారు. సిన పోలీసులు

# కాంగ్రెస్‌లో చేరికలు

**రాజన్న సిరిసిల్ల** ముస్తాబాద్ జడ్పీటీసీ గుండం నర్సయ్య, 8 మంది సర్పంచ్ లతో సహా పలువురు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. జడ్పీటీసీ తో పాటు మండల స్థాయి నాయకులు సోమవారం నాడు బీఆర్ఎస్ కు రాజీనామా చేసారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంత మంత్రి నియోజకవర్గానికి వస్తే ముందస్తు అరెస్ట్ ల పేరిట నిర్బంధించారు. మా ప్రభుత్వం స్వేచ్ఛ గా సమస్యలు విన్నవించుకునే అవకాశం కల్పిస్తుంది. కేటిఆర్ ను అడ్డుకున్నారని పెట్టిన కేసులను ప్రభుత్వంతో మాట్లాడి తొలగిస్తాం. కేటిఆర్ అసమర్థత వల్లనే 9వ ప్యాకేజీ పనులు నిలిచి పోయాయి.. వాటిని త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు.

నేరుగా ఎమ్మెల్యే అయి, కెసిఆర్ పుత్రునిగా మంత్రి అయిన కేటిఆర్ కు మంత్రి పదవి పోగానే మనసున పడతలేదు. కాంగ్రెస్ పార్టీ తప్ప దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రజాస్వామ్య బద్ధంగా పాలించే పార్టీ లేదు. గతంలో ప్రజా సమస్యలపై ఇక్కడికి వచ్చాను, ఇప్పుడు మంత్రిగా వచ్చాను. సీఎం నుంచి అప్పర్ మానేరు అభివృద్ధి పనుల విషయంపై హామీ తీసుకున్నామని అన్నారు.

# అప్పన్నపేట సింగిల్ విండో

# చైర్మన్ ఎన్నికలో హైడ్రామా

**- పోలీసుల రంగప్రవేశం**

**పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్ ఎన్నిక లో హైడ్రామా నడిచింది. చైర్మన్ పై అవిశ్వాసం నెగ్గడంతో మరొకరిని చైర్మన్ గా మంగళవారం ఎన్నుకునేందుకు ఏర్పాట్లు జరిగాయి. అనుకూలంగా ఓటింగ్ జరిగేందుకు ఆశావహులు డబ్బు సంచులతో వచ్చారు. డైరెక్టర్లు రెండు వర్గాలుగా చీలారు. వైస్ చైర్మన్ చింతపండు సంపత్ , డైరెక్టర్ ఆరె తిరుపతి మధ్య చైర్మన్ పదవి కోసం పోటా పోటీకి దిగి వాగ్వాదం కు దారి తీసింది. డైరెక్టర్ ఆరె తిరుపతి.. ఒక్కొక్కరికీ 30 వేలు ఇచ్చేందుకు డబ్బులు తెచ్చినట్లు సమాచారం. ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఇచ్చేందుకు వైస్ చైర్మన్ చింతపండు సంపత్ నిర్ణయంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. పోలీసులు రంగ ప్రవేశం చేసిఇరువర్గాలను చెదరగొట్టారు. వారి వద్ద ఉన్న డబ్బులు స్వాధీనం చేసుకున్నారు.

# భారత్ మాల్దీవుల మధ్య నెలకొన్న దౌత్య పరమైన వివాదం

**- వారాల వ్యవధిలోనే దారుణంగా పడిపోయిన భారత్ పర్యటకుల సంఖ్య**



**న్యూ ఢిల్లీ :** భారత్ మాల్దీవుల మధ్య నెలకొన్న దౌత్య పరమైన వివాదం తర్వాత మాల్దీవుల పర్యాటకం లో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా రెండు దేశాల మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో మాల్దీవులకు క్యూకట్టే భారతీయుల సంఖ్య వారాల వ్యవధిలోనే దారుణంగా పడిపోయింది. దీంతో గతంలో మాల్దీవుల విదేశీ పర్యాటకంలో మొదటి స్థానంలో ఉండే భారత్ ఇప్పుడు ఏకంగా ఐదో స్థానానికి పడిపోవడం గమనార్హం.మాల్దీవుల పర్యాటక శాఖ విడుదల చేసిన తాజా డేటా ప్రకారం గతేడాది డిసెంబర్ 31 నాటికి 2,09,198 మంది పర్యాటకులతో భారత్ అగ్రస్థానంలో ఉండేది. ఆ ఏడాది మాల్దీవుల్లో భారత్ పర్యాటకుల వాటా దాదాపు 11 శాతం. ఇప్పుడు ఏకంగా ఐదో స్థానానికి పడిపోయింది. 2024 జనవరి 28 నాటికి మాల్దీవులు టూరిజంలో భారత్ వాటా ఏకంగా 8 శాతానికి పతనమైంది. ఈ ఏడు కేవలం 13,989 మంది భారతీయులు మాత్రమే మాల్దీవులను సందర్శించారు. ఈ ఏడాది జనవరి మాసంలో అత్యధిక మంది పర్యాటకులను మాల్దీవులకు పంపిన దేశాల్లో 18,561 మంది పర్యాటకులతో రష్యా తొలి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఇటలీ (18,111), చైనా (16,529) , యూకే (14,588) దేశాలు రష్యా తర్వాతి స్థానాల్లో నిలిచాయి.
20 రకాల ఆకర్షణలతో రాష్ట్రపతి నిలయం

# జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ నివాసంలో ఈడీ సోదాలు

**- బీఎండబ్ల్యూ కారుతోపాటు కొన్ని పత్రాలు జప్తు**

**- ఢిల్లీ విమానాశ్రయంలో ఆయన చార్టర్డ్ విమానం పార్క్**

**జార్ఖండ్ :** మనీలాండరింగ్ ఆరోపణలను ఎదుర్కొంటున్న జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్‌కు (చెందిన బీఎండబ్ల్యూ కారుతోపాటు కొన్ని పత్రాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు జప్తు చేశారు. ఢిల్లీలోని ఆయన నివాసానికి వెళ్లిన ఈడీ అధికారులకు ఆయన ఆచూకీ తెలియలేదు. దీంతో ఆయన నివాసంలో అధికారులు సోదాలు నిర్వహించారు.

సొరేన్‌కు ఇప్పటికే ఈడీ ఏడుసార్లు సమన్లు జారీచేయగా.. ఆయన హాజరుకాలేదు.అయితే ముఖ్యమంత్రి కార్యాలయం ఈడీ అధికారులకు పంపిన ఈ-మెయిల్‌లో, జనవరి 31న మధ్యాహ్నం 1 గంటకు సొరేన్‌ను రాంచీలోని ఆయన నివాసంలో ప్రశ్నించవచ్చునని తెలిపారు. ప్రభుత్వ భూముల యాజమాన్యం మార్పు కుంభకోణంలో రూ.600 కోట్లు చేతులు మారినట్లు ఈడీ ఆరోపిస్తున్నది. ఇదిలావుండగా, సొరేన్ కోసం ఈడీ అధికారులు సోమవారం జార్ఖండ్ భవన్‌కు, మోతీలాల్ నెహ్రూ మార్గ్‌లోని సొరేన్ తండ్రి నివాసానికి వెళ్లారు. కానీ ఆయన ఈ రెండు చోట్ల లేరు. ఆయన చార్టర్డ్ విమానం ఢిల్లీ విమానాశ్రయంలో పార్క్ చేసి ఉంది. కొందరు ఈడీ అధికారులు సోమవారం రాత్రి వరకు ఆయన నివాసం వెలుపల తిష్ఠ వేశారు. అయితే ఇప్పటివరకు ఆయన ఆచూకీ లేకుండా పోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది.

# టీటీడీ కార్మికుల దీక్ష భగ్నం

టిటిడి అటవీ కార్మికులకు మద్దతుగా ఆమరణ దీక్షకు దిగిన కార్మిక నేతలను పోలీసులు అరెస్టు చేశారు. దీక్షా శిబిరం వద్దకు అర్ధరాత్రి చేరుకున్న పోలీసులను అటవీ కార్మికులు, దీక్షా శిబిరంలోని నేతలు ప్రతిఘటించినా భగ్నం చేశారు. వైద్య చికిత్సల నిమిత్తం రుయా ఆస్పత్రికి తరలించారు. టిటిడి అటవీశాఖలో 162 మంది జూనియర్ల సేవలను క్రమబద్ధీకరించి వారికంటే సీనియర్లైన 200 మంది కార్మికులను శ్రీలక్ష్మి శ్రీనివాస సొసైటీ కార్మికులుగా పరిగణించడాన్?. నిరసిస్తూ అటవీ కార్మికులు ఆందోళనకు దిగారు.

1160 రోజులుగా దీక్ష చేస్తున్నా టిటిడి పట్టించుకోకపోవడంతో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఈనెల 27న ఆమరణ దీక్షలకు దిగారు. ఆయనకు మద్దతుగా ఎనిమిది మంది కార్మికులు దీక్షకు పూనుకున్నారు. వారి ఆరోగ్యం క్షీణించినట్లు వైద్యులు ప్రకటించడంతో అలిపిరి సీఐ అబ్బన్న ఆధ్వర్యంలో పోలీసులు శిబిరం వద్దకు చేరుకుని దీక్ష విరమించాలని కోరారు. వారు స్పందించకపోవడంతో దీక్షను భగ్నం చేసి రుయాకు తరలించారు. ఆస్పత్రిలోనే దీక్ష కొనసాగిస్తున్నట్లు కందారపు మురళి ప్రకటించారు. 200 మంది అటవీ కార్మికుల కుటుంబాలను టిటిడి ఛైర్మన్, ఈవో ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# టీడీపీలో వుండలేక బయటకు వచ్చా

**- ఎమ్మెల్యేవాసుపల్లి**

**విశాఖపట్నం** గత ఎన్నికల్లో టిడిపి గుర్తుపై గెలిచిన తాను పార్టీలో ఉండలేక బయటకు వచ్చానని మరోసారి విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి స్పష్టం చేశారు. నిన్న స్పీకర్ కలిసిన అంశంపై స్పందించిన ఆయన ఇదే విషయాన్ని స్పీకర్ ముందు ఉంచానని చెప్పారు.స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని అన్నారు.

# తిరుమలలో తగ్గిన భక్తులు

**తిరుమల** తిరుమల లో వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తుల సంఖ్య తగ్గింది.సెలవు రోజులు ముగియడం,ఆపై వేసవి ఆరంభ సమయంలో భారీగా భక్తుల సంఖ్య తగ్గినట్లుగా అధికారులు భావిస్తున్నారు.కంపార్టుమెంట్లల లో మాత్రమే భక్తులు స్వామివారి దర్శనానికి వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 6 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు.

# జి.పి. నిధుల దుర్వినియోగంపై సి.బి.ఐ. విచారణ జరిపించండి

**- బాధ్యులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ ను కోరిన చుక్క గంగారెడ్డి**



**జగిత్యాల :** జిల్లా లోని బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన భారీ నిధుల దుర్వినియోగంపై సిబిఐ అధికారుల చే విచారణ జరిపించి బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంగళ వారం జగిత్యాల జిల్లా కలెక్టర్ ను చుక్క గంగారెడ్డి కోరారు.మంగళ వారం ఆయన జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు. సర్పంచ్ మూల సుమలత ఆమె భర్త మూల శ్రీనివాస్ గౌడ్ లు ఉద్దేశ్య పూర్వకంగానే భారీగా నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఇప్పటికే తాను విజిలెన్స్ అధికారులకు పలు పిర్యాదులు చేయడం కూడా జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకు వెళ్తానని ఆయన సూచించారు. చేయని పనులకు చేసినట్లుగా, పాత పనులకే కొత్త బిల్లులుగా, దొంగ బిల్లులు, దొంగ రికార్డులు సృష్టించారని అన్నారు.పంచాయతీ కార్యదర్శులు మహబూబ్ పాషా, నరేందర్ లతో పాటు కొందరు వార్డ్ సభ్యులు, కొందరు అధికారులు, ఉన్నతాధికారులు, సిబ్బంది కూడా ఇందుకు సహకరించారని ఆయన ఆరోపించారు. దొంగ రికార్డులు, దొంగ బిల్లులు పెట్టి గ్రామ పంచాయతీకి చెందిన బ్యాంక్ ఖాతాల నుండి అక్రమంగా నిధులు డ్రా చేశారని అన్నారు. చట్టపరంగా, ధర్మంగా, నీతి - నిజాయితీతో న్యాయపోరాటం చేసిన మాపై అనేక కుట్రలు, కుతంత్రాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని పిర్యాదులు చేసినా ఉన్నతాధికారులు సరైన సమయంలో, సరైన విధంగా విచారణ చేపట్టలేదన్నారు. పాలకులతో కుమ్మక్కై భారీగా ప్రజా ధనం దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశాలను, ఆర్డర్లను కూడా బే ఖాతర్ చేశారని అన్నారు.ఇప్పటికీ కూడా పాలకులతో కుమ్మక్కై చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని. చట్టాలనే వారి చుట్టాలుగా మార్చుకొని ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారని, విలువైన అధికారుల విధులను, సమయాన్ని, వారికి ఉన్న అధికారాన్ని కూడా దుర్వినియోగం చేశారని తెలిపారు. విజిలెన్స్ అధికారులకు పిర్యాదులు చేసినా రాజకీయంగా విచారణ నిలిపి వేయించు కొన్నారని అన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సి.ఐ.డి. అధికారులచే సమగ్ర విచారణ జరించి బాద్యులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దుర్వినియోగం అయిన ప్రజా ధనం మొత్తం తగు వడ్డీతో సహా రికవరీ చేయాలని ఆయన కోరారు. చీటింగ్, క్రిమినల్ కేసుల నమోదు కోసం బుగ్గారం పోలీస్ స్టేషన్ లో కూడా పిర్యాదు చేయడం జరిగిందని ఆయన వివరించారు. త్వరలో మరిన్ని నిఘా సంస్థలకు, రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం అయిన హై కోర్ట్ లో కూడా పిర్యాదులు చేయనున్నట్లు చుక్క గంగారెడ్డి తెలిపారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో గాంధీ వర్ధంతి వేడుకలు



**జగిత్యాల** దేశ స్వాతంత్రం పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరిస్తూ, గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా రెండు నిమిషాల పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది మౌనం పాటించారు. దేశం కోసం, దేశ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం కల్పించడం లక్ష్యంగా వేలాది మంది స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకొని తమ ప్రాణాలను సైతం అర్పించారని, వారి త్యాగ ఫలితంగానే నేడు మనమంతా ఆ ఫలాలను అనుభవిస్తున్నామని చెప్పారు. అలాంటి త్యాగధనులను స్మరించుకోవడం దేశ పౌరులుగా మనందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు (ఏఆర్) భీమ్ రావు, జనార్ధన్ రెడ్డి,ఏవో అమర్నాథ్,ఆర్ఐ లు జానీమియా, రామకృష్ణ వేణు,ఆర్ ఎస్సైలు,డీపీవో సాయుధ ధళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్య

**రంగారెడ్డి** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి మునుగనూర్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. దుండగులు మృతుడిని గుర్తు పట్టకుండా వుండేందుకు ముఖాన్ని తగలబెట్టారు. హయత్ నగర్ పోలీసులు 0ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

# చదువులకోసం వచ్చి.. డ్రగ్స్ పెడ్లర్‌గా మారి..

**- కటకటలపాలయిని లావణ్య**

**సైబరాబాద్** నార్సింగి డ్రగ్స్ కేసు రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు వెలుగు చూసాయి. నిందితురాలు లావణ్య విజయవాడ నుంచి ఉన్నత చదువులు కోసం హైదరాబాద్ వచ్చింది. టాలీవుడ్ లో ఛాన్స్ కోసం ప్రయత్నించింది. మ్యూజిక్ టీచర్ గా పని చేస్తూ చిన్న సినిమాల్లో లావణ్య నటించింది. పలు చిన్న సినిమాల్లో కారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించింది. షార్ట్ ఫిలింలో హీరోయిన్గా నటిస్తూ జల్సా లకు అలవాటు పడింది. ఒక హీరోకు పరిచయమై లావణ్య లవర్ గా మారింది. వరలక్ష్మి టిఫిన్స్ డ్రగ్స్ కేసు లో అనుమానితురాలుగా ఆమె వుంది. గత కొంత కాలంగా ఉనిత్ రెడ్డి ద్వారా డ్రగ్స్ ని తెప్పించుకుంటుంది. లావణ్య సోషల్ మీడియా అకౌంట్ లతో పాటు వ్యక్తిగత చాట్ ని పోలీసులు పరిశీలిస్తున్నారు. చాలామంది విఐపి లతో పరిచయాలు ఉన్నట్లు గుర్తించారు. లావణ్యను కోర్టు అనుమతితో కస్టడీ లోకి తీసుకుంటామంటామని పోలీసులు వెల్లడించారు.

# అవేర్ అధ్వర్యంలో మేగా వైద్య శిబిరం

**రంగారెడ్డి జిల్లా** మహేశ్వరం మండలం అవేర్ భగవతిపురం సంస్థ ఆధ్వర్యంలో వివిధ శాఖల చెందిన 30 మంది ప్రముఖ వైద్యులతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, సంస్థ ప్రతినిధి మాధవన్ జీతో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధుల బృందం 30 మంది వైద్య బృందం నాల్గొన్నారు. మహేశ్వరం కందుకూరు మండలాల చెందిన గ్రామాల ప్రజలు భారీగా హాజరయ్యారు. ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ , జనరల్ మెడిసిన్స్ తో పాటు, హోమియోపతి యునాని, భాగస్వామ్యంతో అన్ని రకాల పరీక్షలు మందులు ఇవ్వడం ఉచితంగా ప్రజలకు సేవ చేయడం సంతోషకరమని అన్నారు.డిజి రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల ఇలాంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని చుట్టుపట్టు ఉన్న గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని సంస్థ ప్రతినిధి మాధవన్ జి యొక్క ఉద్దేశమని ఆయన తెలిపారు.

# బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడి ప్రమాదం కేసు

**- అప్పటి పంజాగుట్ట ఇన్స్పెక్టర్ దుర్గారావు పరారీ, సస్పెన్షన్**



**హైదరాబాద్** బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహిల్ చేసిన రోడ్డు ప్రమాదంలో పంజాగుట్ట మాజీ ఇన్స్పెక్టర్ దుర్గారావు సస్పెన్షన్ అనంతరం పరారీలో ఉండడంతో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ సంఘటన డిసెంబర్ 23, 2022 రాత్రి ప్రజా భవన్లో జరిగింది. విచారణ అనంతరం దుర్గారావును సస్పెండ్ చేశారు.నిజామాబాద్ ఇన్స్పెక్టర్ ప్రేమ్కుమార్, షకీల్ అనుచరుడు అబ్దుల్వాహేలను ఆదివారం అరెస్టు చేశారు. అనంతరం వారిని వెస్ట్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) ఎస్.ఎం. విజయ్ కుమార్ విచారించారు. వీరి ప్రమేయం ఏ మేరకు ఉందో తెలుసుకోవడానికి కాల్ డేటాపై విచారణలో దృష్టి సారించారు. విచారణ తరువాత ప్రేమ్కుమార్, అబ్దుల్వాహేలను నాంపల్లిలోని 14వ ఏసీఎంఎం కోర్టులో హాజరుపరచగా వారికి బెయిల్ మంజూరు చేశారు. అయితే దుర్గారావును అరెస్ట్ చేసేందుకు పోలీసులు మరో సెక్షన్ను జోడించారు. ప్రస్తుతం రావు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. దుర్గారావును పట్టుకునేందుకు పోలీసు అధికారులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. అదే సమయంలో, ప్రస్తుతం దుబాయ్లో ఉన్న షకీల్,అతని కుమారుడు సాహిల్ పై పోలీసులు ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేశారు.

# మహాత్మా గాంధీ సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం

**- ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ సమానంగా అందేలా కృషి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**






**జగిత్యాల :** మహాత్మా గాంధీ సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం. ప్రపంచదేశాలకే అనుసరణీయమని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో వర్ధంతి సందర్భంగా అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర లతో కలిసి మౌనం పాటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో మహాత్మ గాంధీజీ జాతిని ఏకం చేసేందుకు సత్యం, ధర్మం, అహింసాలను ఆయుధంగా మలుచుకొని విభిన్న సంస్కృతి, విభిన్న ఏకత్వాలను ఏకాభిప్రాయంగా తీసుకోని స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో దేశభక్తుల ఐకమత్యంతో స్వాతంత్ర్యం సాధించారని తెలిపారు. అందరికి ప్రజాస్వామ్య ఫలాలు అందే విధంగా బాధ్యతాయుతంగా అందరి అవసరాలకు అనుగుణంగా ఉండి మనమంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. బాపూజీ చూపిన సత్యం, అహింసా మార్గాలు భావితరాలకు బంగారు బాటగా నిలిచాయని, ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బాపూజీ తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి భారత దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే తనదైన గుర్తింపు పొందారు. మహోన్నత వ్యక్తిగా అవతరించారు. మహాత్ముడి జన్మదినమైన అక్టోబర్ 2ను ఐక్యరాజ్య సమితి 'అంతర్జాతీయ అహింసా దినోత్సవం'గా ప్రకటించింది. ఇది భారతీయులకు ఎంతో గర్వ కారణం. భారతీయులుగా ఆయన నమ్మిన సిద్ధాంతాలను ఆచరించినపుడే ఆయన ఆశయాలకు ఒక అర్థం, పరమార్థమని మహాత్ముడి జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని కలెక్టర్ పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, ఎస్సీ కార్పోరేషన్ ఈ.డి. లక్ష్మి నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి** జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎస్.డి.ఎఫ్., డి.ఎం.ఎఫ్.టి, సి.డి.పి, సి.ఎస్.ఆర్., సి.బి.ఎఫ్. ఫండ్స్ అభివృద్ధి పనుల పురోగతిపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్.డి.ఎఫ్., డి.ఎం.ఎఫ్.టి, సి.డి.పి, సి.ఎస్.ఆర్., సి.బి.ఎఫ్. ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ఇక నుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ నిర్వహించి పురోగతి సమీక్షించడం జరుగుతుందని, ఇప్పటివరకు ప్రారంభం కాని పనులలో అత్యంత అవసరమైన పనులను అధికారులు గుర్తించి వెంటనే ప్రారంభం చేసి రాబోయే సమావేశం నాటికి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు, డ్రైయిన్, లైటింగ్ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మంజూరు చేసిన గర్ల్స్ టాయిలెట్ నిర్మాణ పనులు, అంగన్వాడి కేంద్రాల పనులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేయాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద మంజూరు చేసిన పనులలో ప్రారంభించిన వాటిని త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని, జిల్లా వ్యాప్తంగా ఒకే విధంగా బస్సు షెల్టర్లు ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గతంలో వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చోట డ్రైయిన్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే సమావేశానికి అధికారులు ప్రస్తుతం జరుగుతున్న పనుల వివరాలు, ఆ పనులు పూర్తయ్యే తేదీని తెలియజేస్తూ రిపోర్టు సమర్పించాలని, జిల్లా వ్యాప్తంగా వాటర్ లాగింగ్ జరగకుండా అవసరమైన చోట్ల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని, వైకుంఠధామానికి రోడ్డు మార్గం ఉండే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.డి.ఎఫ్., డి.ఎం.ఎఫ్.టి, సి.డి.పి, సి.ఎస్.ఆర్., సి.బి.ఎఫ్ నిధుల కింద మంజూరు చేసిన పనుల వారిగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, ఈఈ పంచాయతీ రాజ్ బి.గిరీష్ బాబు, పంచాయతీ రాజ్ శాఖ ఎస్. ఈ. సిహెచ్. రషీద్, ఈఈ ఆర్ అండ్ బీ సి. రాములు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలకు కట్టుబడి ఉంది

**– ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**జగిత్యాల** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం వెల్గటూర్ నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.అనంతరం ప్రభుత్వం నుండి శిక్షణ పూర్తి చేసుకున్న బ్యూటీషన్ కోర్సుకు సంబందించిన సర్టిఫికెట్లను లబ్ధిదారులకు విప్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సావ కార్యక్రమంలో మమల్ని భాగస్వాములను చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్య శ్రీ పరిధి10 లక్షలకు పెంపు వంటి హామీలను ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేయడం జరిగిందన్నారు.మిగిలిన వాటి అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

, వెల్గటూర్ మండలంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని,ఈ ప్రాంత ప్రజలకు సాగు,త్రాగు నీరు అందించేవిషయంలో ఎక్కడ రాజీ పడేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి,సర్పంచ్ మురళి,ఎంపీపీ లక్ష్మి, జెడ్పీటీసీ సుధారాణి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్,ఉప సర్పంచ్ సందీప్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రావు,ఉదయ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల నుండి మమ్ము కాపాడండి

**– పంట పొలాలు దున్నుకోనీయడం లేదని దంపతులు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి**



**జగిత్యాల** బీఆర్ఎస్ నాయకుల నుండి మమ్ము కాపాడండని కోరుతూ జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం చిన్న మెట్ పల్లి గ్రామానికి చెందిన అందుర్తి పెద్ద అంజయ్య, చిన్న అంజయ్య దంపతులు జగిత్యాల జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. మంగళ వారం వారు పలు ప్రజా సంఘాలతో పాటు, విలేఖరులకు కలిసి వారి గోడు వెళ్ళబోసు కొన్నారు. చిన్న మెట్ పల్లి గ్రామంలోని కొందరు బిఆర్ఎస్ నాయకులతో పాటు పలువురు కుట్ర పూరిత చర్యలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో ఆరోపించారు. మా పట్టా భూములలో పంట సాగు చేసుకో నీయడం లేదని, అనేక అడ్డంకులు, హింసలకు, మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గత కొంత కాలంగా అనేక రకాలుగా కుట్ర పన్ని వేధిస్తున్నారని వాపోయారు. వివిధ శాఖల అధికారులకు, ఉన్నతాధికారులకు పలు మార్లు పిర్యాదులు కూడా చేయడం జరిగిందని తెలిపారు. సంబంధిత అధికారులు వారితో కుమ్మక్కై న్యాయం చేయడం లేదని వాపోయారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తగు విచారణ జరిపించి మాకు తగు న్యాయం చేస్తూ, ఎలాంటి హానీ కలుగకుండా తగు రక్షణ కూడా కల్పించాలని ఆ రెండు దంపతులు వేడుకుంటున్నారు.

# యువతకు మహాత్మా గాంధీ ఆదర్శం



**నాగర్ కర్నూల్** సమాజంలో నేటి యువత మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకోవాలని, మరియు గ్రామస్థాయిలో ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా యువజన మరియు క్రీడా శాఖాధికారి సీతారాం యువతకు పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జనవరి 30 ఉదయం 9:35కు పాఠశాల ఆవరణలో తెలంగాణ గాంధీ స్మారక నిధి హైదరాబాద్, వాసవ్య రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ హైదరాబాద్ మరియు వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్, నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 76 వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీతారాం మాట్లాడుతూ... నేటి తరానికి యువత ముఖ్యపాత్ర వహిస్తుందని, మహనీయుల త్యాగఫలితంగా మనము స్వతంత్రంగా జీవించగలుగుతున్నామని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి మహాత్మ గాంధీ యొక్క సిద్ధాంతాలను తెలుసుకొని, ఆచరించడానికి ప్రయత్నం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థిలో క్రీడలు, నృత్యం, చిత్రలేఖనం, సంగీతం వంటి నిగూఢమైన నైపుణ్యాలు దాగి ఉంటయని, వాటిని వెలికితీసి జీవితంలో ఉపయోగపడేలా చేసుకోవాలని అన్నారు. కష్ట పడితే ఫలితం తప్పకుండా ఉంటుందని అది గమనించాలని ఆయన అన్నారు. మీ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని, చెడు సావాసాలు మానుకొని మంచి మార్గాలను ఎన్నుకోవాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే మంచి మాటలు విని,అవలంభించిన్నప్పుడే మీ జీవితములో ఒక ఉన్నత స్థానానికి ఎదగగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలవేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. సంస్థ వారిచే పాఠశాల లైబ్రరీకి మహాత్మా గాంధీ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి. రామకృష్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీకి ప్రత్యేక హోదా కోసం దీక్ష

**– మద్దతు తెలిపిన జై భారత్ జాతీయ పార్టీ**

**విశాఖపట్నం** ప్రత్యేకహోదా విభజన హామీలు ముగిసిన అధ్యాయాలు కావని,స్వార్థం కోసం ముగింపబడిన అధ్యాయాలు మాత్రమేనని ప్రజా ఉద్యమాల ద్వారా అందరం కలిసి సాధించుకోనేందుకు సరైన సమయం వచ్చిందని జై భారత్ జాతీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వి వి లక్ష్మీనా రాయణ స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో విశాఖ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు అధ్యక్షతన నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా లక్ష్మీనారా యణ మాట్లాడుతూ 2014వ సంవ త్సరములో అన్ని పార్టీలు ఇచ్చిన ఎన్ఓసిలతో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించి కొత్తగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని, ఈ విభజన సమయంలో కొత్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని విభజన చట్టం గురించి జరుగుతున్న చర్చల సందర్భంగా రాజ్యసభలో అప్పటి ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ ఐదు సంవత్సరాలు ఇవ్వాలని ప్రతిపాదించగా, అప్పుడు ప్రతిపక్షంలో వున్న భారతీయ జనతాపార్టీ ఐదు సంవత్సరాలు సరిపోదు ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు ఇవ్వాలి అని ప్రతిపాదించిందని. కాని ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో ప్రత్యేక హోదా గురించి ఎక్కడా ప్రస్తావించక పోవడం దారుణమని విమర్శించారు.

# సిఎం హేమంత్ సోరెన్ సమాచారం ఇచ్చిన వారికి నగదు రివార్డు

**– జార్ఖండ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బాబూలాల్ మరాండీ కీలక ప్రకటన**




**జార్ఖండ్ :** మనీలాండరింగ్ ఆరోపణలను ఎదుర్కొంటున్న జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ గత మూడు రోజుల నుంచి కనిపించకుండా పోవడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బాబూలాల్ మరాండీ మంగళవారం కీలక ప్రకటన చేశారు. సీఎంను కనిపెట్టి సమాచారం ఇచ్చిన వారికి నగదు రివార్డు ప్రకటించారు. రూ.11,000 బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ మేరకు సోరెన్ 'మిస్సింగ్' అంటూ పోస్టర్‌ను ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా షేర్ చేశారు.ప్రభుత్వ భూముల యాజమాన్యం మార్పు కుంభకోణంలో రూ.600 కోట్లు చేతులు మారినట్లు ఈడీ ఆరోపిస్తున్నది. ఈ కేసులో విచారణకు హాజరు కావాలని సోరెన్‌కు ఈడీ అధికారులు ఏడు సార్లు సమన్లు జారీ చేశారు. అయితే ఆయన ఒక్కసారి కూడా విచారణకు హాజరు కాలేదు. ఈ నెల 27న కూడా ఈడీ.. సోరెన్‌కు సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. జనవరి 29న గానీ, 31న గానీ అందుబాటులో ఉండాలని కోరుతూ స్పందన తెలియజేయాలని పేర్కొంది. అయితే, ఆయన 27వ తేదీన రాత్రి నుంచే అందుబాటులో లేకుండా పోయారు. ఇప్పటి వరకూ సోరెన్ ఆచూకీ తెలియరాలేదు. అతన్ని సంప్రదించేందుకు ఎన్నిసార్లు ప్రయత్నించినా అందుబాటులోకి రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆయన ఫోన్ కూడా స్విచ్ఛాఫ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే, సీఎం సోరెన్ పరారయ్యాడంటూ బీజేపీ ఆరోపిస్తోంది.

# సర్పంచుల నిరాహార దీక్షలు

**అనకాపల్లి** మహాత్మా గాంధీ వర్ధంతి రోజున ఉమ్మడి విశాఖపట్నం జిల్లా సర్పంచులు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేసారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్లు నిధులను నిధులను వెంటనే జమ చేయని పక్షంలో గెద్ద దింపే రోజులు ముందున్నాయని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల సుజాత ముత్యాలు అన్నారు. ఈ వైయస్సార్ సిపి ప్రభుత్వం నిరంకుషన్ పాలన వదిలివేయాలని డిమాండ్ చేశారు. సర్పంచులు విన్నుతోంగా మోకాళ్లపై నిరసన తెలియజేశారు. పదహారు డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. గ్రామాలలో ఓటేసి గెలిపించిన ప్రజలకు అభివృద్ధి కోసం సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో సర్పంచులుగా మిగిలేమని అన్నారు. పెద్ద ఎత్తున సర్పంచులు ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు

# పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

**అనకాపల్లి** పారిశ్రామిక వ్యర్థాల సాంకేతిక శుద్ధి, మరియు నిలవ కేంద్రం. 50 ఎకరాల్లో ఫార్మా వ్యర్థాలు నిల్వకు ల్యాండ్ ఫిల్ నిర్మానానికి ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఈ ప్రతిపాదన రాంకీ యాజమాన్యం ప్రభుత్వం ద్వారా చేసింది. పరవాడ మండలం, తాసిల్దార్ ఆఫీస్ దగ్గర జాయింట్ కలెక్టర్ గారిచే ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఈ ర్యక్రమంలో ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు, పెందుర్తి నియోజకవర్గ ఇంచార్జి పంచకర్ల, రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ స్టేట్ సెక్రటరీ బండారు అప్పలనాయుడు, తాడి, తానం గ్రామస్తులు, జనసేన, టిడిపి శ్రేణులు భారీ ఎత్తున పాల్గోన్నారు. .

# పిఠాపురంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు

**పిఠాపురం** త్యాగరాజ ఆరాధనోత్సవాలు పిఠాపురంలో సద్గురు శ్రీ త్యాగరాజ సంగీత సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.స్థానిక శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలోగల త్యాగరాజస్వామికి పంచామృతాభిషేకాలు,పూజలు ఆలయ అర్చకులు పెద్దింటి విజయజనార్దనాచార్యులు నిర్వహించారు.అనంతరం స్థానిక సంగీత కళాకారులు పంచరత్న కీర్తనలు,పలు త్యాగరాజ కీర్తనలు కమనీయంగా ఆలపించారు. ఈ సందర్భంగా వింజమూరి గాయత్రి,ఆలయ అర్చకులు పెద్దింటి విజయజనార్దనాచార్యులు మీడియాతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వింజమూరి గాయత్రి శిష్యబృందం,విశాఖపట్నం సంగీత జనకులం బృందం,ఆకొండి వేంకట్రావు శిష్యబృందం,గట్టి శ్రీకృష్ణదేవరాయ వేంకట్రావు,ఆలయ కార్యనిర్వహణాధికారి నున్న శ్రీరాములు,దేవస్థానం సిబ్బంది,స్థానిక వేదపండితులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**మంథని :** మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు, మంథని వాసవి క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ ఓల్లాల వెంకటేశ్వర్లు, ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ కార్యదర్శి ఇల్లెందుల కిషోర్ కుమార్ లు పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ 76వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం మంథని పట్టణంలోని గాంధీ చౌక్ లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి మంథని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ అహింసా మార్గం అనుసరణీయమన్నారు. ఆయన స్ఫూర్తితో ఎందరో ఉద్యమకారులు అహింసా మార్గంలో పోరాటం చేసి విజయం సాధించారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో దేశాన్ని ఏకం చేసిన గొప్ప నేత గాంధీజీ అని అన్నారు. నేటి తరం గాంధీజీ ఆశయ సాధనకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు కొమురవెల్లి మహారాజా శ్రీనివాస్, నాయకులు దొంతుల ఓం ప్రకాష్, కొమురవెల్లి విజయ భాస్కర్, కోలేటి రాజబాబు, కుక్కడపు రామయ్య, కొంతం మారుతి, శ్రీధర్, మహిళా సంఘం నాయకురాలు రేపాల ఉమాదేవి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీకి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**మంథని** ఆంగ్లేయుల పాలన నుండి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు జాతిపిత గాంధీజీ అని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు.ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలు, శాసన సభ్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అధ్వర్యంలో మంగళవారం మంథని లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ జీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాలులు ఆర్పించారు.ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ సత్యం, అహింస గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలని, అన్యాయాలకు సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అతని ఆయుధాలని కొనియాడారు.ఒక్క రక్తపు బొట్టు చిందకుండా శాంతియుతంగా స్వాతంత్ర్యం తీసుకువచ్చిన ఘనత గాంధీజీది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకన్న, మంథని డివిజన్ ఎస్సి సెల్ అధ్యక్షుడు మంథని సత్యనారాయణ, మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, పట్టణ యూత్ అధ్యక్షుడు పెంటరి రాజు, మాజీ ఎఎంసి చైర్మన్ అజీమ్ ఖాన్, మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, ఎంపిటిసి బడికెల దేవమ్మ- లింగయ్య, నాయకులు మంథని శ్రీనివాస్, పర్వవేని మోహన్, బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ సెల్ నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఫార్మా ల్యాబ్ ఎక్స్పోను స్థానిక యువత సద్వినియోగం చేసుకోవాలి



**పరవాడ :** జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో ఫార్మా ల్యాబ్స్ ఎక్స్పోను యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలని సియాంక్ ఫార్మా డైరెక్టర్ జెట్టి సుబ్బారావు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన విలేకరల పత్రిక సమావేశంలో ఎగ్జిబిషన్ ఉపయోగాలుని తెలియపరిచారు.ఫిబ్రవరి 1 తేదీ నుండి 3 తేదీ 2024 వరకు జె ఎన్ ఫార్మసిటీలో జరగనున్న ఫార్మా ల్యాబ్ కెమ్ ఎక్స్పో ఎగ్జిబిషన్కు సంబంధించి ఐదు ఇంటర్నేషనల్ కంపెనీలు 125 ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు ఫార్మా వలన యువతకు ఎటువంటి ఉద్యోగ ఉపయోగాలు ఉన్నాయని తెలియపరుస్తారని ఈ అవకాశాన్ని స్థానిక నిర్వాసితులు నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఎగ్జిబిషన్ జరగడానికి ముఖ్య ప్రముఖులు ఎం.శివరాం ప్రసాద్ డైరెక్టర్ ఆపరేషన్ వెర్దంట్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు అజిత్ కుమార్ శుక్ల అని అన్నారు. ఫిబ్రవరి 1 తేదీ నుండి 3 వరకు ఎగ్జివిషన్ ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు జరుగుతుందని సంబంధిత డైరెక్టర్లు ఈ అవకాశాన్ని అందరూ సద్విని చేసుకోవాలని యువత అందరూ ఉద్యోగులుగా నిలవాలని ఆకాంక్షించారు.

# ప్రైవేటు బస్సు దగ్ధం



**మేడ్చల్** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిదిలోని షాపూర్ నగర్ లో గల బాలనగర్ డిసిపి ఆఫీస్ ఆవరణలో ఉన్న ఓ పార్కింగ్ ఏరియాలో పార్క్ చేసిన ఆర్.కె ట్రావెల్స్ కి చెందిన ఓ ట్రావెల్ బస్సు లో ఉన్నట్టుండి మంటలు చేలరేగాయి. మంటలకు బస్సు పూర్తిగా ధ్వంసం అయ్యింది.పక్కనే ఉన్న మరో 2 బస్సులు పాక్షికంగా అగ్నిప్రమాదానికి గురయ్యాయి. స్థానికుల సమాచారంతో మేరకు జీడిమెట్ల ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించి 3బస్సుల మంటలను అదుపుచేశారు. ఈ ఘటనలో ఆస్తినష్టం మాత్రమే జరగడంతో స్థానికులు,పార్కింగ్ ఏరియా లో మిగతా పార్క్ చేసిన వాహనదారులు ఊపిరిపీల్చుకున్నారు.

ప్రజాప్రశ్న
హైదరాబాద్, బుధవారం 31, జనవరి 2024

# తెలంగాణలో బీజేపీ వేవ్.?

### బీజేపీకే మెజారిటీ సీట్లు..

తెలంగాణలో మొత్తం 19 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఇందులో హైదరాబాద్ సీటు రెండు దశాబ్దాలుగా ఎంఐఎం ఖాతాలోనే పడుతోంది. 18 స్థానాల్లో మాత్రమే ఎంపీలు మారుతున్నారు. ఇక 2024 లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రీపోల్ సర్వేలు జరుగుతున్నాయి. జాతీయ సంస్థలు సర్వేలు నిర్వహిస్తున్నాయి. ఇందులో చాలా వరకు తెలంగాణలో ఈసారి బీజేపీ మెజారిటీ సీట్లు గెలుస్తుందని ఫలితాలు వస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత లోక్‌సభలో బీజేపీకి నలుగురు ఎంపీలు ఉన్నారు. 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కేవలం ఒక ఎమ్మెల్యే స్థానం మాత్రమే గెలుచుకుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం నాలుగు ఎంపీ సీట్లు గెలిచింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓట్లు, సీట్లు పెరిగాయి. ఈసారి 8 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. ఓట్లశాతం 16 శాతానికి పెరిగింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో ఈ ఓట్ల శాతం 25 నుంచి 30 శాతానికి పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో బీజేపీ 8 నుంచి 10 స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని సమాచారం. మరో 2 స్థానాల్లో గట్టి పోటీ ఉంటుందని తెలుస్తోంది. ఇక అధికార కాంగ్రెస్ 4 నుంచి 5 స్థానాల్లో గెలుస్తుందని అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్ 2 నుంచి 4 స్థానాల్లో మాత్రమే గెలిచే అవకాశం ఉన్నట్లు సమాచారం. సర్వే ఫలితాలు నిజమైతే దక్షిణాదిపై పట్టుకోసం బీజేపీ చేసిన ప్రయత్నాలు తెలంగాణలో ఫలించినట్లే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# 24 గంటల ఉత్కంఠకు తెర

హాజరవుతారని ఈడీకి ముఖ్యమంత్రి కార్యాలయం సమాచారం ఇచ్చింది. కాగా, 'హేమంత్ సోరెన్ తన అధికారిక నివాసం అధికార కూటమి ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే హేమంత్ సోరెన్ భార్య కల్పన కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేస్తే ముఖ్యమంత్రి పగ్గాలు ఆయన భార్య చేపడతారనే ప్రచారం సాగుతోంది. హేమంత్ సోరెన్ గత రోజులుగా అందుబాటులో లేదని ఆయనకు ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వస్తోందని ఈడీ అధికారులు ఆరోపించారు. ఈ క్రమంలో ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసం వద్ద సోమవారం పడిగాపులు కాసిన ఈడీ అధికారులు చివరికి సోరెన్‌కు సంబంధించిన రెండు కార్లతో పాటు విలువైన వస్తువులను సీజ్ చేసి తీసుకెళ్లారు. అంతేకాదు, రూ.36 లక్షల నగదు కూడా స్వాధీనం చేసుకున్నారు. కాగా, ఈడీ చర్యలపై ఝార్ఖండ్ సీఎం ఆరోపణలు గుప్పించారు. ఈ సమయంలో ఈడీ తనను ప్రశ్నించడం వెనుక రాజకీయం ఉందని, ప్రభుత్వ పనితీరుకు ఆటంకాలు కలిగించేలా ఉందని సోరెన్ ఆరోపించారు. 'శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 2 నుంచి 29 మధ్య జరుగుతాయని మీకు బాగా తెలుసు దిగువ సంతకం చేసినవారు ముందుగా నిర్ణయించిన ఇతర అధికారిక కార్యక్రమాలతో పాటు దానికి సంబంధించిన సన్నాహాల్లో ముందుగానే నిమగ్నమై ఉంటారు' అని సోరెన్ లేఖ రాసినట్లు ఈడీ రాంచీ కార్యాలయం తెలిపింది.

# ఆ భూములపై రేవంత్ సర్కార్ ఫోకస్

అంటూ పదిహేను ఎకరాల అత్యంత ఖరీదైన భూమిని 30 ఏళ్ల లీజుకు గత ప్రభుత్వం కేటాయించింది. ఆ లీజు ఒప్పందాన్ని రద్దు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హైటెక్‌సిటీకి కూతవేటు దూరంలో ఉన్న 15 ఎకరాల భూమిని గత సర్కారు తమ ఎంపీకి కారు చౌకగా కట్టబెట్టింది. రూ.4 వేల కోట్ల విలువైన భూమిని ఏడాదికి ఎకరానికి రూ.2 లక్షల చొప్పున మొత్తం రూ.30 లక్షలు చెల్లించేలా లీజుకు ఇచ్చింది. అంతేకాదు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు పార్థసారథిరెడ్డి ట్రస్ట్‌గా ఉన్న సాయిసింధు ఫౌండేషన్‌కు ఎన్నికలకు ముందు గోప్యంగా జారీ చేసిన జీవో ద్వారా ఈ భూమిని ధారాదత్తం చేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఇది రెండో సారి ఈ భూమి కేటాయించడం. అంతకు ముందు ఓ సారి కేటాయిస్తే హైకోర్టు రద్దు చేసింది. తెలంగాణ ప్రభుత్వం 2018లో 15 ఎకరాలు కేటాయించింది. క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం కోసం ఖానామెట్ లో భూమిని కేటాయిస్తూ జీవో జారీ చేసింది. అయితే, సాయి సింధు ఫౌండేషన్ కి భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోని సవాల్ చేస్తూ రైట్ టు సొసైటీ సభ్యులు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. అయితే, ప్రభుత్వం నిర్ణయంపై కొంతమంది హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై విచారించిన కోర్టు జీవోను కొట్టేసింది. భూకేటాయింపుల్లో ప్రభుత్వ విధివిధానాలను అనుగుణంగా ఉండేలా పునఃపరిశీలన చేయాలంటూ ప్రభుత్వానికి సూచించింది. ప్రభుత్వం 60ఏళ్లకు భూమిని లీజుకి ఇచ్చింది. ప్రభుత్వ జీవో ప్రకారం 60ఏళ్లకు అద్దె విలువ కోటి 47లక్షల రూపాయలుగా నిర్ణయించింది. అయితే, అత్యంత ఖరీదైన ప్రాంతంలో ఇంత తక్కువకు అద్దెకు ఇవ్వడంపై కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ లెక్కన రాష్ట్ర ఖజానాకు దాదాపు రూ.5వేల 344 కోట్ల గండి పడుతుందని తెలిపింది. ఇంత ఖరీదైన భూమిని ఏకపక్షంగా ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం అనేక అనుమానాలకు తావిస్తోందని హైకోర్టు సీరియస్ అయ్యింది. హైకోర్టు రద్దు చేయడంతో.. ఎన్నికలకు ముందు మరోసారి సీక్రెట్ గా భూమిని కేటాయించారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కోర్టు తీర్పును ఏమాత్రం పట్టించుకోలేదు. పార్థసారథిరెడ్డి ట్రస్టుకు లీజును కట్టబెట్టేందుకే మొగ్గుచూపింది. మరోమారు లీజు నిబంధనలను సవరించింది. 2023 సెప్టెంబరు 25న జీవో-140 ద్వారా సాయిసింధు ఫౌండేషన్‌కు విలువైన భూమిని కట్టబెడుతూ ఉత్తర్వులు జారీ చేసింది. నిజానికి ఏడాదికి రూ.50 కోట్ల మేర లీజు చెల్లించాలని, ప్రతి ఐదేళ్లకోసారి లీజుమొత్తాన్ని 10% మేర పెంచాలని సర్కారు జారీ చేసిన నిబంధనలు చెబుతున్నా 'విచక్షణ అధికారం' పేరుతో బీఆర్ఎస్ సర్కారు ఏడాదికి ఎకరాకు రూ.2 లక్షల చొప్పున 15.4 ఎకరాలకు రూ.30 లక్షలు చెల్లించేలా లీజుకు ఇస్తున్నట్లు జీవో-140లో స్పష్టం చేసింది. ఇప్పుడీ భూమి కేటాయింపును రేవంత్ సర్కార్ రద్దు చేసింది.

# ఏపీ ఎన్నికల యుద్ధానికి అందరూ రెడీ

చూసినా ఆ క్యాప్షన్ ప్రచారం వినిపించింది. చివరికి వైసీపీ భారీ విజయం సాధించడంతో ఆ క్యాప్షన్ ప్రచారం విజయవంతమైందన్న అభిప్రాయం వినిపించింది.ఇప్పుడు కూడా సీఎం జగన్, వైసీపీ కోసం ఐ ప్యాక్ పని చేస్తోంది. కావాలి జగన్ - రావాలి జగన్ అనే క్యాప్షన్ ఇప్పుడు పనికి రాదు. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీలపై యుద్ధం ప్రకటిస్తున్నామన్న కాన్సెప్ట్ తో ఎన్నికలకు వెళ్తున్నారు కాబట్టి సిద్ధం అనే టైటిల్ ను ఎంపిక చేసుకున్నారు. విపక్ష పార్టీలు పొత్తులు పెట్టుకోవడంతో పాటు వైసీపీ జగన్ సోదరి షర్మిల కూడా ఏపీ రాజకీయాలలోకి వచ్చేశారు. జగన్ మోహన్ రెడ్డిపై పోరాటం చేస్తున్నారు. తాను అందర్నీ ఎదుర్కొంటానని చెబుతూ సిద్ధం అని ప్రచార సభల్ని నిర్వహిస్తున్నారు. వైసీపీ సిద్ధమయితే.. మేమైనా రెస్ట్ తీసుకుంటున్నామా అని విపక్ష పార్టీలు కూడా సంసిద్ధం మేమూ సిద్ధమే అంటూ రంగంలోకి దిగిపోయాయి.

### పలు రకాల క్యాప్షన్లతో ప్రచార సభలు నిర్వహిస్తున్న చంద్రబాబు

నిజానికి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఏడాదిన్నర కిందటే సిద్ధమయి ప్రచార సభలు నిర్వహించడం ప్రారంభించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పేరుతో తొలుత సభలు నిర్వహించారు. తర్వాత అరెస్టు చేసి యాభై రోజుల వరకూ జైల్లో పెట్టినా ప్రచారం మాత్రం జోరు తగ్గలేదు. చంద్రబాబు కోసం ప్రపంచంలో తెలుగువాళ్లు ఉన్న చోట్లల్లా సంఘీభావ సమావేశాలు జరిగేలా చూసుకున్నారు. చంబాబు బయటకు వచ్చిన తర్వాత పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సభలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల సన్నద్ధత, పార్టీలో చేరికలపై లోకేష్ కసరత్తు చేస్తున్నారు. రా.. కదలిరా సభలు పూర్తయిన తర్వాత నియోజకవర్గాల వారీగా ప్రచార కార్యక్రమాలు ప్రారంభించే అవకాశం ఉంది. రాజకీయాల్లో ప్రచారం మాత్రమే విజయాలను అందించదు కానీ.. రేసులో ఉన్నామని దూకుడుగా ఉన్నామని చెప్పుకోవడానికి ప్రచారం ఉపయోగపడుతుంది. ఇలాంటి స్లోగన్లు ప్రజల్లోకి వెళ్తే తమ పై పాజిటివ్ భావన ఉంటే వైరల్ అయ్యే అవకాశం ఉంటుంది.

# విభజన హామీలు నెరవేర్చండి

రాష్ట్రాలతో పోటీ పడలేకపోతోందని తెలిపారు. లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్ ను ఏర్పాటు చేయడానికి ఏపీకి తక్షణం ప్రత్యేకహోదా కావాలన్నారు. అలాగే ప్రత్యేకహోదా అంత ప్రాధాన్యత కల పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ కేంద్రం సరైన సహకారం అందించడం లేదన్నారు. ఐదేళ్లుగా ప్రాజెక్టు నిర్మాణం ఆగిపోయిందన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఐదున్నర కోట్ల మంది ఆంధ్ర ప్రదేశ్ ప్రజల తరఫున తాను లేఖ రాస్తున్నాను.. తక్షణం విభజన హామీలను నెరవేర్చాలని కోరారు.షర్మిల లేఖలో మొత్తం ఎనిమిది అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. అలాగే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాన్నైనా పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని స్పష్టం చేశారు. మరో వైపు మరోసారి ప్రత్యేక హోదా అంశాన్ని హైలెట్ చేయాలని షర్మిలప్రయత్నిస్తున్నారు. అధికార ప్రతిపక్షాలు దీన్ని పెద్దగా పట్టించుకోకపోయినా కాంగ్రెస్ దీన్ని హైలెట్ చేస్తోంది. పదేళ్లుగా ప్రత్యేక హోదా అంశాన్ని బీజేపీతో కుమ్మక్కై అన్ని పార్టీలు పక్కన పెట్టేశాయని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కచ్చితంగా ప్రత్యేక హోదాను ఇస్తామని అంటున్నారు. ప్రత్యేక హోదాను ప్రజల్లోకి మరోసారి తీసుకెళ్లేందుకు షర్మిల బహిరంగ సభల్లో ప్రస్తావిస్తున్నారు. ఇప్పుడు ఏకంగా ఢిల్లీ వేదికగా పోరాటాలు చేయనున్నారు. ఫిబ్రవరి 2న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయనున్నట్లుగా కాంగ్రెస్ వర్గాలుచెబుతున్నాయి. పదేళ్ల క్రితం ప్రత్యేక హోదా పదేళ్లు ఇవ్వాలని చెప్పిన బీజేపీ మాట తప్పిందని ఇది ఏపీ ప్రజలను ద్రోహం అని నిరసన చేపట్టనున్నారు. దీనికి కాంగ్రెస్ అధినాయకత్వం నుంచి సీనియర్ లీడర్లు హాజరయ్యే అవకాశం ఉంది.

# గ్రామాల్లో తాగునీటి నిర్వహణ పంచాయతీలకే

వాడుకోవాలని అన్నారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి విభాగాలపై సమీక్ష నిర్వహించారు.గ్రామాల్లో తాగునీటి నిర్వహణ విధులను సర్పంచులకు అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇంటింటికీ నీళ్లను అందించే బాధ్యతను వాళ్లకే ఇవ్వాలని అన్నారు. అందుకు అవసరమైన విధి విధానాలు రూపొందించాలని సూచించారు. గ్రామాల వరకు రక్షిత మంచి నీటిని సరఫరా చేసే బాధ్యతను మిషన్ భగీరథ విభాగమే తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ, నల్లాలు, పైపులైన్ల మెయింటెనెన్స్ మాత్రమే విడిగా సర్పంచులకే అప్పగించాలని చెప్పారు. ఇప్పటివరకు మిషన్ భగీరథలో చేపట్టిన ఇంట్రా విలేజ్ వర్క్స్, ఇంటింటికీ నల్లా నీటిని సరఫరా చేసే నిర్వహణ ఎవరూ పట్టించుకోవటం లేదని ముఖ్యమంత్రి అన్నారు. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ అంశం ఎవరి పరిధిలో లేదని అధికారులు వివరణ ఇచ్చారు. జవాబుదారీతనం లేకపోతే గ్రామాల్లో తాగునీటి సమస్య పెరిగిపోతుందని సీఎం అన్నారు.

### గత ప్రభుత్వం వల్ల ఆ నిధులు రావట్లేదు

వందకు వంద శాతం తెలంగాణలో ఇంటింటికీ నల్లా నీళ్లు ఇచ్చినట్లు గత ప్రభుత్వం చెప్పుకోవటంతో నష్టమే తప్ప లాభం లేకుండా పోయిందని ముఖ్యమంత్రి అన్నారు. దీంతో కేంద్రం నుంచి తెచ్చుకునేందుకు వీలున్న జల జీవన్ మిషన్ నిధులు రాకుండా పోయాయని అన్నారు. అందుకే వాస్తవాలను దాచిపెట్టి గొప్పలకు పోవాల్సిన అవసరం లేదని అధికారులను అప్రమత్తం చేశారు. ఇప్పటికీ రాష్ట్రంలో చాలాచోట్ల తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తండాలు, గూడెలు, అటవీ గ్రామాలకు నీళ్లు అందటం లేదని అన్నారు. ఎన్నికలప్పుడు తాను ఖానాపూర్కు వెళితే తాగునీటికి ఇబ్బంది పడుతున్నట్లు చాలా గ్రామాల ప్రజలు తన దృష్టికి తెచ్చిన విషయం గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలకు, ఎన్ని హాబిటేషన్లకు తాగునీరు అందటం లేదో సమగ్రంగా సర్వే చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నెలాఖరుతో సర్పంచుల పదవీకాలం ముగిసిపోతుందని, అధికారులే తాగునీటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని చెప్పారు. సంబంధిత ఇంజనీర్లు అన్ని గ్రామాలకు వెళ్లి నిజ నిర్ధారణ బృందం చేసినట్లుగానే పక్కాగా తాగునీరు అందని హాబిటేషన్ల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. జలజీవన్ మిషన్ నిధులు రాబట్టుకునేలా కొత్త ప్రతిపాదనలు తయారు చేసి కేంద్రానికి పంపించాలని అన్నారు.

### రూ.కోటి తాగునీటి కోసం ఖర్చు

వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి స్పెషల్ డెవెలప్మెంట్ ఫండ్ కింద కేటాయించిన రూ.10 కోట్లలో ఒక కోటి రూపాయలను తాగునీటి అవసరాలకు ఖర్చు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో లభ్యమయ్యే నీటిని ప్రజల తాగునీటి అవసరాలకే మొదటి ప్రాధాన్యంగా అందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని, వాళ్లకు ఆర్థికంగా చేయూతను అందించే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ స్కూళ్లు, గురుకులాలు, హాస్టళ్ల విద్యార్థిని విద్యార్థులు, పోలీసులకు అందించే యూనిఫామ్లు కుట్టించే పనిని ఈ సంఘాల మహిళలకు అప్పగించాలని సూచించారు. అవసరమైతే తగిన శిక్షణను ఇచ్చి వారిని ప్రోత్సహించాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికీ రోడ్డు కనెక్టివిటీ లేని గ్రామాలు, హాబిటేషన్లకు రోడ్లను నిర్మించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 422 గ్రామ పంచాయతీలు, 3177 ఆవాసాలకు ఇప్పటికీ రోడ్డు కనెక్టివిటీ లేదని అధికారులు సీఎం నివేదించారు. వీటన్నింటికీ తారు రోడ్లు వేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే ఉపాధి హామీ నిధులను లింక్ చేసి వీటిని పూర్తి చేయాలని చెప్పారు. ఈ బడ్జెట్లోనే అందుకు అవసరమైన నిధులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సీఎంతో పాటు ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో 22 వేల కోట్ల పెట్టుబడులు

అనంతపురం జిల్లా కనగానపల్లె, రాప్తాడుల్లో 1050 మెగావాట్లు, అనంతపురం జిల్లాలో డి.హీరేహాల్, బొమ్మనహాళ్ 850 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటు కోసం జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ ముందుకొచ్చింది. వీటి కోసం జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ సంస్థ దాదాపు రూ. 12,065 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీంతో 3300 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు రాబోతున్నాయి. అలాగే నంద్యాల జిల్లా అవుకు మండలం కునుకుంట్ల, కర్నూలు జిల్లా ప్యాపిలిమండలం జలదుర్గం వద్ద రెండు విండ్‌పవర్ ప్రాజెక్టులను జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ ఏర్పాటు చేయనుంది.

171.60 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం రూ.1287 కోట్ల పెట్టుబడి పెట్టనుండగా.. దీని ద్వారా ప్రత్యక్షంగా 200 మందికి ఉద్యోగాలు రానున్నాయి. మరోవైపు శ్రీ సత్యసాయి జిల్లా తలుపుల మండలం పులిగుండ్లపల్లెలో ఆగ్వాగ్రీన్ ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ 1000 4 వేల కోట్లతో ఏర్పాటు చేసే మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగాలు రానున్నాయి.మరోవైపు కర్నూలు జిల్లా ఆస్పరి వద్ద 200 మెగావాట్ల విండ్‌పవర్ ప్రాజెక్టను ఎక్రోన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేయనుంది. రూ.1350 కోట్లు ఖర్చుతో ఏర్పాటయ్యే ఈ ప్రాజెక్టు ద్వారా 200 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు వస్తాయి. శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లాల్లో 600 మెగావాట్ల విండ్‌పవర్ ప్రాజెక్టలను రెన్యూ విక్రం శక్తి ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేయనుంది. రూ.3600 కోట్ల పెట్టుబడితో ఇక్కడ 600 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు వస్తాయని సంస్థ చెబుతోంది.

# చేసింది మేమైతే.. చెప్పుకునేది మీరా?

గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇస్తామని పత్రికల సాక్షిగా ప్రచారం చేసిన కాంగ్రెస్.. దాని నుంచి విద్యార్థుల దృష్టి మరల్చేందుకే ముందు రోజున స్టాఫ్ నర్సులకు నియామక పత్రాల జారీ కార్యక్రమాన్ని ఆర్భాటంగా నిర్వహిస్తోందతీ వుమీచమపమాకగ. చేయని పనులకు డబ్బా కొట్టుకోవడానికి బదులు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై శ్రద్ధ చూపాలని హరీశ్ రావు సూచించారు.తెలంగాణ వైద్యారోగ్య రంగాన్ని దేశంలోనే నెంబర్ 1 స్థానానికి చేర్చే లక్ష్యంలో భాగంగా పెద్ద సంఖ్యలో ఆస్పత్రుల నిర్మాణంతో పాటు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని తమ ప్రభుత్వం మంజూరు చేసిందని హరీశ్ రావు గుర్తు చేశారు. ఈ క్రమంలో వైద్య సిబ్బంది కొరత లేకుండా ఉండేందుకు మెడికల్, నర్సింగ్, పారామెడికల్, ఫార్మాసిస్టు, ఇతర సిబ్బంది రిక్రూట్మెంట్‌కు శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా 5,204 స్టాఫ్ నర్స్ పోస్టులకు 2022 డిసెంబర్ 30న నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత 2023 జూన్ 22న 1,890 పోస్టులను కలుపుతూ ఉత్తర్వులు జారీ చేసిందని, దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 7,094కు పెరిగినట్లు చెప్పారు. 2023 ఆగస్ట్ 2న ఉద్యోగాలకు పరీక్ష నిర్వహించి, తుది ఫలితాలు విడుదల చేసే సమయానికి ఎన్నికల కోడ్ వచ్చిందన్నారు.

దీంతో తుది ఫలితాల విడుదలకు ఆటంకం కలిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నియామక పత్రాలు ఇచ్చే పేరిట హడావుడి చేస్తోందని విమర్శించారు. స్టాఫ్ నర్సు నోటిఫికేషన్ తమ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకుంటోందని ధ్వజమెత్తారు.అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామి ప్రకారం ఏడాదిలోగా 2 లక్షల పోస్టులను భర్తీ చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ఆమోదించి, అభ్యర్థులకు ఎలాంటి అప్లికేషన్ ఫీజు లేకుండా, ఏడాదిలోపే అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారని తెలిపారు. అలాగే గతంలో ప్రారంభించిన నియామకాల ప్రక్రియను వాటి షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ పేరిట పత్రికల్లో ప్రకటనలు విడుదల చేసిందని హరీశ్ రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్లుగా ఫిబ్రవరి 1వ తేదీన గ్రూప్ 1 నోటిఫికేషన్, ఏప్రిల్ 1న గ్రూప్ 2, జూన్ 1న గ్రూప్ 3, 4 నియామకాలకు నోటిఫికేషన్, మార్చి1న పోలీసు సహా తరహా యూనిఫాం పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీలను నమ్మి ఎదురుచూస్తున్న ఉద్యోగ అభ్యర్థులకు, విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. మరోవైపు, ఉద్యోగాలు సాధించని అభ్యర్థులకు హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్త ఎమ్మెల్సీల ప్రమాణస్వీకారానికి తెలంగాణ హైకోర్టు బ్రేక్

వాదనలు వినిపిస్తూ ఆర్టికల్ 171 ప్రకారం క్యాబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ ఆపడానికి వీల్లేదని హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అయితే ఆర్టికల్ 361 ప్రకారం పిటిషనర్ల పిటిషన్‌కు అనుమతి లేదని గవర్నర్ తరపు కౌన్సిల్ కోర్టుకు తెలిపారు.

ఇరువాదనలు విన్న న్యాయమూర్తి పిటిషన్ అర్హతపై వాదనలు వింటామంటూ తదుపరి విచారణ హైకోర్టు వాయిదా వేసింది. అయితే తమ పిటిషన్ విచారణలో ఉండగానే గవర్నర్ కోటాలో కోదండరాం, అమీర్ ఖాన్‌లను ఎమ్మెల్సీగా నియమించారని దాసోజు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. వాళ్లిద్దరూ నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారని చెప్పారు. దీంతో ఆ ఇద్దరూ ప్రమాణ స్వీకారం చేయవద్దంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ వరకు స్టేటస్ కో విధించింది. విచారణను వచ్చే నెల 8వ తేదీకి వాయిదా వేసింది.

# కేసీఆర్ అడిగింది లేదు మోదీ ఇచ్చిందీ లేదు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు తెలంగాణ సీఎం, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. మంగళవారం రాత్రి గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. 100 లక్షల కోట్లు అప్పు చేశారని రేవంత్ ఆరోపించారు. దేశం పూర్తిగా దివాళా తీయడానికి మోడీనే కారణమన్నారు. అప్పులు, ఫిరాయింపుల్లో ప్రధాని మోడీ, కేసీఆర్ పోటీ పడ్డారని విమరక్శించారు. దేశానికి రాహుల్ గాంధీ నాయకుడు అవసరమని రేవంత్ చెప్పుకొచ్చారు. మోడీ రైతులను పట్టించుకోలేదన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చారన్నారు. మూడోసారి ప్రధానిని చేసేందుకు మోడీతో బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకుందని రేవంత్ ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే మూసీలో వేసినట్లేనని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ సచ్చిపోయిందన్న రేవంత్ బావాబామ్మర్దులే పోటీ పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన హక్కులపై బీఆర్ఎస్ ఏనాడు కేంద్రంతో పోరాడలేదని రేవంత్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ అడగలేదు మోడీ ఇవ్వలేదన్నారు. తెలంగాణ హక్కులను కేంద్రం నిర్లక్ష్యం చేసిందన్నారు. విభజన హామీలు నెరవేర్చాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ఉండాలన్నారు సీఎం రేవంత్. తెలంగాణ నుంచి 17 ఎంపీ సీట్లు గెలిస్తే తెలంగాణకు మేలని రేవంత్ వ్యాఖ్యానించారు. రాజ్యసభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపిక అధిష్టానం చూసుకుంటుందన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థులు గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మార్చి 3 సాయంత్రం 5 గంటల వరకు అప్లై చేసుకోవాలని తెలిపారు. ఓసీలు దరఖాస్తు రుసుంగా రూ. 50 వేలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ. 25 వేలు చెల్లించాలని వివరించారు. ప్రతి ఒక్క పార్లమెంట్ స్థానంకు ఇంఛార్జీ నియమించామన్నారు రేవంత్. ఇంఛార్జీలుగా మంత్రులు, నేతలు ఉంటారన్నారు. త్వరలోనే అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఉంటాయన్నారు. ఫిబ్రవరి 2 ఇంద్రవెల్లి నుంచి ఎన్నికల శంఖారావం పూరిస్తామన్నారు. సోనియా గాంధీ తెలంగాణ నుంచి పోటీ చేయాలని తీర్మానం చేశామని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు పిచ్చిపిచ్చి మాట్లాడుతున్నారని మండిపడ్డారు రేవంత్. రాజకీయ కుట్రతోనే ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేయకుండా అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. కోదండరాంను కేసీఆర్ దొడ్లో చెప్పులు మోసేవారితో పోల్చడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు రేవంత్. కోదండరాంను అడ్డుకోవడం బీఆర్ఎస్ భావదారిద్ర్యానికి నిదర్శనమని మండిపడ్డారు.

# వెనుకబడిన దళితులకు అండగా ఉంటాం

### – ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్

**పెద్దపల్లి** వెనుకబడిన దళితులందరికీ అండగా ఉంటామని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మాజీ కౌన్సిలర్ ఈర్ల స్వరూప సురేందర్ ఆద్వర్యంలో పట్టణంలోని ఎన్ఎస్ గార్డెన్లో మాదిగ ఆత్మీయ ఘన సన్మానోత్సవానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిగల సంక్షేమాన్ని మరిచి, రాజకీయంగా మాదిగలను ఉపయోగించుకున్నదని విమర్శించారు. సహజ సంపదలను దోచుకొని, కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. తనకు వ్యాపారాలు లేవని, పూర్తి సమయాన్ని నియోజకవర్గ అభివృద్ధికి కేటాయిస్తానని తెలిపారు. దళిత కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా వందరోజుల్లో పూర్తి చేస్తామని, కరెంటు బిల్లులు ఎవరూ కట్టవద్దని స్పష్టం చేశారు. దళిత జాతి నాపట్ల చూపెడుతున్న ప్రేమకు దాసోహమయ్యాని ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణా ఉద్యమంలో వీరోచిత త్యాగాలకు పాల్పడిన ఈర్ల సురేందర్ త్యాగానికి తగిన ప్రాధాన్యత పార్టీ పరంగా లభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. తదుపరి విజయరమణారావుతో పాటు ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమారును సభ్యులు సన్మానించారు. అంతకు ముందు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ జడ్పిటీసి గోపగాని సారయ్య గౌడ్, పెద్దపల్లి మాజీ ఎంపిపి సందనవేన రాజేందర్, దళిత ఉద్యోగుల మాతంగి శ్రీనివాస రావు, అడ్లూరి చంద్రశేఖర్, కుక్క నారాయణ, అక్కపాక తిరుపతి, పెర్క రాజేషం, పెర్క రామస్వామి, జనగామ శ్రీధర్, మడిపల్లి శంకరయ్య, శోభ, పెర్క రామస్వామి, వడ్డెపల్లి ఎల్లేష్, ఈర్ల రవీందర్, మాచర్ల వైకుంఠం, కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, శ్రీమన్నారాయణ, బొడ్డుపల్లి శ్రీనివాస్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి సిఐగా కృష్ణ బాధ్యతల స్వీకరణ

**పెద్దపల్లి** పెద్దపల్లి సిఐగా కృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సిఐగా పని చేసిన అనిల్ కుమార్ ఐజి కార్యాలయానికి బదిలీ కాగా, లక్షెట్టిపేటలో సిఐగా పనిచేస్తున్న ఆర్ కృష్ణను పెద్దపల్లి సిఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. భాద్యతల స్వీకరణ అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి, ధర్మారం, బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన ఆయా పోలీస్ స్టేషన్లలో లేదా నేరుగా సర్కిల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగితే సంబంధిత పోలీస్ స్టేషన్లకు, 100 కు డయల్ చేయాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని, దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న నారా భువనేశ్వరి

**విజయవాడ** నారా భువనేశ్వరి చేస్తున్న నిజం గెలవాలి పర్యటనకోసం ఆమె మంగళవారం గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. రేపల్లె, పర్చూరు, ఒంగోలు నియోజకవర్గాల్లో నిజం గెలవాలి పర్యటనకు ఆమె వచ్చారు. చెరుకుపల్లి మండలం, చెరుకుపల్లి గ్రామంలో టీడీపీ కార్యకర్త కోట వెంకటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించనున్నారు.విమానాశ్రయం దగ్గర భువనేశ్వరికి ఉమ్మడి కృష్ణాజిల్లా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.

# బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకో...

### – ప్రజల మనోభావాలతో రాజకీయాలు చేయొద్దు
### – కరీంనగర్‌లో బీఆర్ఎస్ విద్యార్థి,యూత్ నాయకుల మీడియా సమావేశం

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చావో బండి సంజయ్ చర్చకు సిద్ధం కావాలిబండి సంజయ్ గారు. మీరు మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుంది... నోరు ఉంది కదా అని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ గారిపై తప్పుడు కూతలు కూస్తే ఇక్కడ చూస్తూ ఊరుకునేవారు లేరని , ఎన్నికలు రాగానే మతం ముసుగులో రాజకీయాలు చేసే బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిదీలో నువ్వు చేసిన అభివృద్ధి ఎంతో చూపించేందు చర్చకు సిద్ధం కావాలని జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవిందర్ రెడ్డి బీఆర్ఎస్ విద్యార్థి,యూత్ నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, భూక్య తిరుపతి నాయక్, ద్యావ మధుసూదన్ రెడ్డి, కేంసారం తిరుపతి లు అన్నారు. కరీంనగర్ లోని మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ గారి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బోయినపల్లి వినోద్ కుమార్ నాస్తికుడు అని తప్పుడు కూతలు కూస్తున్నావ్.. బిడ్డా బండి సంజయ్ బోయినపల్లి వినోద్ కుమార్ గారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటు లో గళమెత్తిన గొప్ప వ్యక్తన్నారు.బండి సంజయ్ నువ్వు ఐదేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో చూపించు...కేంద్రం నుంచి ఏడాదికోసారి రెగ్యులర్ గా వచ్చే నిధులు కూడా నువ్వే తెచ్చినట్లు బిల్డప్ లు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉంది.2014లో బోయినపల్లి వినోద్ కుమార్ గారు ఎంపీ అయ్యాక రైల్వే లైన్ మంజూరు చేయించారు...నువ్వు కనీసం కరీంనగర్ కు ఆర్ఓబి అయినా తెచ్చావ...అభివృద్ధి చేయడం చేతకాని దద్దమ్మ బండి సంజయ్...ఎన్నికలు రాగానే మతం ముసుగు వేసుకుని రాజకీయాలు చేస్తున్నావ్ నీకు దమ్ము ఉంటే ప్రజాక్షేత్రంలో నువ్వు చేసిన అభివృద్ధి చూపించి మాట్లాడు. యాదాద్రి గుడి వ్యాపారం కోసం నిర్మాణం చేశాము అంటున్నావ్...ఇది నీ నోట మాట్లాడే పద్ధతేనా బండి సంజయ్...దేవుళ్ళ పేరు చెప్పి ఎవరు వ్యాపారం..రాజకీయాలు చేస్తున్నారో ప్రజలే గమనిస్తున్నారు.కరీంనగర్ నడిఒడ్డున టీటీడీ నుంచి ?25 కోట్ల నిధులు తెచ్చి వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణం చేయించిన ఘనత బోయినపల్లి వినోద్ కుమార్ గారిదే. వేములవాడ, కొండగట్టు ఆలయాల నిర్మాణాలకు బండి సంజయ్ నయాపైసా అయినా తెచ్చావ...ఎన్నికలు రాగానే ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న బండి సంజయ్ కి ప్రజలు గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.మా బోయినపల్లి వినోద్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల అనుమతులతో పాటు పవర్ ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చారు.ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిదీలో ఒక్క నవోదయ పాఠశాల అయినా తెచ్చావ...ఏమన్న అంటే శివమ్ ఎత్తే మాది..శవం ఎత్తే మీది అంటూ ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నావ్ తప్ప నీ ముఖానికి ఎప్పుడైనా అభివృద్ధి చేశావా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో గవ్వ వంశీధర్ రెడ్డి, బండ వెనుయాదవ్, శ్రావణ్ పటేల్ ,సత్తినేని శ్రీనివాస్, ప్రదీప్, తరుణ్, నవీన్, ఓంకార్, సాయికృష్ణ, జశ్వంత్, శ్రీనివాస్, స్వామి, ప్రదీప్, మణిదీప్, మహేందర్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా పుష్ప చిత్రీకరణ

## వాయిదా వార్తలను తోసిపుచ్చిన చిత్రబృందం

పుష్ప చిత్రం దేశవ్యాప్తంగా ఎంత సంచలనం సృష్టించిందో తెలిసిందే. ఈ చిత్రానికి సీక్వెల్‌గా పుష్ప-2 సినిమా తెరకెక్కుతోంది. తొలి భాగం సాధించిన విజయంతో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్న నేపథ్యంలో మేకర్స్, ముఖ్యంగా సుకుమార్ ఈ చిత్రాన్ని పార్ట్1ను మించేలా జాగ్రత్తగా తెరకెక్కిస్తున్నాడు. అదీ కాక ఈ చిత్రానికి అల్లు అర్జున్ కు ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం దక్కడంతో ఎంతో బాధ్యతతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రష్మిక మందన్నా కథానాయికగా, పాహాద్ ఫాజిల్, సునీల్, అనసూయ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోండగా దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ చిత్రాన్ని ఆగస్ట్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించగా ఓ రెండు మూడ్రోజుల నుంచి పుష్ప-2 విడుదల వాయిదా అంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై బన్నీ డిజిటల్ టీమ్ వివరణ కూడా ఇచ్చింది. అనుకున్న సమయానికే పుష్పరాజ్ ర్యాంపేజ్ ఖాయం అంటూ ట్వీట్ సైతం చేశారు. తాజాగా సుకుమార్ టీమ్ మరోసారి ఈ చిత్రం విడుదల తేదీ విషయంలో స్పష్టతనిచ్చింది. ఇంకా 200 రోజుల్లో పుష్పరాజ్ రూల్స్ ప్రారంభం కానున్నాయి' అని చెబుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో పుష్ప-2 విడుదలలో ఎలాంటి మార్పు లేదని మరోసారి క్లారిటీ ఇచ్చినట్లైంది.




# దేవర విడుదలలో మళ్లీ అనుమానాలు

## - పలు చిత్రాల విషయంలో ఇవే సందేహాలు

ఈ మధ్యకాలంలో తెలుగు సినీ పరిశ్రమలో సినిమాల రిలీజ్ డేట్స్‌పై పెద్ద చర్చలే జరుగుతున్నాయి. సినిమాల మధ్య ఎక్కువగా క్లాష్ రాకూడదని, అన్ని సినిమాలకు సమానంగా లాభాలు వచ్చేలా చూడాలని నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు చర్చించుకొని మూవీస్ రిలీజ్ డేట్స్‌ను అనౌన్స్ చేస్తూ ఎవరికీ నష్టం జరగకుండా చూస్తున్నారు. సంక్రాంతి సినిమా విడుదలల సమయంలో కూడా అదే జరిగింది. అప్పుడు చాలా చిత్రాలు సంక్రాంతికే విడుదల అవ్వాలని నిర్ణయించుకోగా.. దిల్ రాజు సమక్షంలో మీటింగ్ పెట్టి 'ఈగల్' వెనక్కి తప్పుకుంటున్నట్టు తెలిపారు. కొరటాల శివ, ఎన్‌టీఆర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'దేవర' భారీ స్థాయిలో చిత్రీకరణ జరుపుకుంటోంది. అందుకే ఏ పోటీ లేకుండా ఈ మూవీని ఏప్రిల్ 5న విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించుకున్నారు. ఈ మూవీని సోలో రిలీజ్ చేయడానికి సూర్య హీరోగా నటిస్తున్న 'కంగువ'ను సైతం వెనక్కి తప్పించారు. కానీ ఇంతలోనే ఫ్యాన్స్‌కు ఊహించని ట్విస్ట్ ఇచ్చారు 'దేవర' మేకర్స్. ఈ సినిమా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్సులు ఉన్నాయని టాలీవుడ్‌లో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇక తాజాగా ఇదే విషయంపై దిల్ రాజు క్లారిటీ ఇచ్చారు. అంతే కాకుండా తను నిర్మిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' రిలీజ్ డేట్ గురించి కీలక అప్డేట్‌ను అందించారు. అయితే 'దేవర' పోస్ట్‌పోన్ అయినట్టేనా అని అడగగా.. ఒకవేళ పోస్ట్‌పోన్ అయితే మేము వస్తామని చెప్తున్నామంటూ 'ఫ్యామిలీ స్టార్' గురించి స్పష్టం చేశారు. ప్రస్తుతం దిల్ రాజు నిర్మిస్తున్న పలు చిత్రాల్లో విజయ్ దేవరకొండ, పరశురామ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఫ్యామిలీ స్టార్' కూడా ఒకటి. ఈ మూవీ సంక్రాంతికే విడుదల కావాల్సి ఉన్నా.. పోటీ ఎక్కువగా ఉండడంతో సమ్మర్‌కు పోస్ట్‌పోన్ అయ్యింది. ఈగల్' సోలో రిలీజ్ అవుతుందని అప్పట్లో ఆ మూవీ నిర్మాతలకు మాటిచ్చారు దిల్ రాజు. కానీ ఇప్పుడు దానికి పోటీగా 'ఊరి పేరు భైరవకోన' వస్తున్నట్టు ప్రకటించింది. అదే విషయంపై మాట్లాడుతూ.. 'ఊరి పేరు భైరవకోన' పోస్ట్‌పోన్ చేయడానికి నిర్మాతలు ఒప్పుకున్నారని దిల్ రాజు ప్రకటించారు. ఫిబ్రవరి 9న నాలుగు సినిమాలు ఉన్నాయి. 16న ఫ్రీగా ఉంది అని రాజేశ్, అనిల్‌కు నేనే చెప్పాను. మాట్లాడగానే వాళ్లు ఒప్పుకొని 16న వస్తున్నారు. ఒక వారం లేట్‌గా వాళ్లు వస్తున్నారు. ఎలాగో వాళ్ల పాట పెద్ద హిట్ అయ్యింది. సినిమా కూడా హిట్ కావాలని అందరం కోరుకుంటున్నాం. దాదాపు వాళ్లకు సోలో రిలీజ్‌లాగానే ఉంది. ఏదైనా చిన్న సినిమాలు వస్తాయేమో కానీ ఎక్కువశాతం వాళ్లది సోలో రిలీజ్ ఉంటుంది' అంటూ 'ఊరి పేరు భైరవకోన' పోస్ట్‌పోన్‌పై దిల్ రాజు క్లారిటీ ఇచ్చారు. 'ఈగల్' ఫిబ్రవరీ 9న, 'ఊరి పేరు భైరవకోన' ఫిబ్రవరీ 16న ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.



# అరుంధతి లాగానే హనుమాన్ విజయం






టాలీవుడ్‌లో సంక్రాంతి అంటే సినిమా పండుగగా భావిస్తుంటారు. తెలుగు ప్రేక్షకులు థియేటర్లకు తరలి వచ్చే అతి పెద్ద సీజన్ కావడం, కంటెంట్ ఎలా ఉన్నా అంతో ఇంతో కలెక్షన్స్ వచ్చే ఛాన్స్ ఉంటుంది కాబట్టి, ప్రతి ఒక్కరూ అదే టైంలో రావాలని కోరుకుంటారు. అలాంటి మ్యాజిక్కే దాదాపు 15 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో రిపీట్ అయింది. సంక్రాంతి పోరు ఎంత రసవత్తరంగా ఉంటుంది.. అయితే కంటెంటే కింగ్ అని, కంటెంట్ బాగుంటే సినిమాను ఎవ్వరూ ఆపలేరని 2024 ఫెస్టివల్ సీజన్ మరోసారి నిరూపించింది. చిన్న సినిమాగా వచ్చిన 'హను-మాన్' బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేసింది. ప్రేక్షకుల హృదయాలను గెలుచుకొని పొంగల్ విన్నర్ గా నిలిచింది. ఈ క్రమంలో టాలీవుడ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన 'సంక్రాంతి సినిమా'గా సరికొత్త రికార్డ్ సృష్టించింది. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జ, అమృత అయ్యర్ ప్రధాన పాత్రలతో తెరకెక్కిన పాన్ ఇండియా సూపర్ హీరో మూవీ 'హనుమాన్'. ఈ సంక్రాంతికి సూపర్ స్టార్ మహేష్ బాబు, కింగ్ అక్కినేని నాగార్జున, విక్టరీ వెంకటేష్ లాంటి స్టార్ హీరోల సినిమాలతో పాటుగా రిలీజైంది. తొలి రోజు నుంచే వాటికి గట్టి పోటీ ఇవ్వటమే కాదు, బాక్సాఫీస్ దగ్గర కంప్లీట్ డామినేషన్ చూపించింది. తెలుగులో రాష్ట్రాల్లోనే కాదు, విడుదలైన అన్ని ప్రాంతాల్లోనూ అనూహ్యమైన వసూళ్లు సాధించింది. హనుమాన్' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా రూ. 270 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

తెలుగులో అల్లు అర్జున్ 'అల వైకుంఠపురములో' ఇప్పటి వరకు అత్యధిక వసూళ్లు సాధించిన సంక్రాంతి చిత్రంగా ఉండగా, ఇప్పుడు హనుమాన్ సినిమా దాన్ని బీట్ చేసి టాప్ లో నిలిచింది. ఇక నార్త్ అమెరికాలో 5 మిలియన్ డాలర్లకుపైగా కలెక్షన్స్ తో దూసుకుపోతోంది. ఇప్పుడు 'హనుమాన్' మాదిరిగానే సరిగ్గా 15 ఏళ్ళ క్రితం 'అరుంధతి' సినిమా కూడా సంచలన విజయం సాధించింది. అనుష్క ప్రధాన పాత్రలో కోడి రామకృష్ణ దర్శకత్వంలో ఈ హారర్ ఫాంటసీ మూవీ తెరకెక్కింది. 2009 సంక్రాంతి కానుకగా జనవరి 16న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఎలాంటి అంచనాలు లేకుండా థియేటర్లలోకి వచ్చిన ఈ విమెన్ సెంట్రిక్ సినిమా.. స్టార్ హీరోల సినిమాల రేంజ్ లో హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో నడిచింది. రూ. 13 కోట్ల బ్జడెట్ తో తీస్తే, రూ. 70 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. ప్రస్తుతం అందరూ 'హనుమాన్' గురించి ఎలా మాట్లాడుకున్నారో, అప్పుడు 'అరుంధతి' గురించి కూడా అలానే మాట్లాడుకున్నారు.

ఈ చిత్రం పది నంది అవార్డులు, రెండు ఫిలింఫేర్ సౌత్ అవార్డులతో సహా అనేక అవార్డులు రివార్డులు అందుకుంది.

# తిరుపతిలో సందడి చేసిన ధనుష్, నాగార్జున..

## కపిల తీర్థం నంది సర్కిల్‌లో షూటింగ్



నాగార్జున ధనుష్ తో కలిసి నటిస్తున్నారు. టాలీవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల ధనుష్ తో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో నాగార్జున కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈ మూవీ షూటింగ్ తిరుపతిలో జరుగుతోంది. తిరుపతిలోని కపిల తీర్థం నంది సర్కిల్‌లో ధనుష్, నాగార్జున కాంబినేషన్‌లో సీన్స్ ను తెరకెక్కిస్తున్నారు. నాగార్జున ఇటీవలే నాసామిరంగ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నారు. సంక్రాంతికానుకగా వచ్చిన ఈ సినిమా మంచి కలెక్షన్స్ ను సాధించింది. ఇక ఇప్పుడు నాగార్జున ధనుష్ తో కలిసి నటిస్తున్నారు.

టాలీవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల ధనుష్ తో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో నాగార్జున కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈ మూవీ షూటింగ్ తిరుపతిలో జరుగుతోంది. తిరుపతిలోని కపిల తీర్థం నంది సర్కిల్‌లో ధనుష్, నాగార్జున కాంబినేషన్‌లో సీన్స్ ను తెరకెక్కిస్తున్నారు. దాంతో ఉదయం నుంచే తిరుమలకు వెళ్లే వాహనాలను పోలీసులు దారి మళ్లించారు. దాంతో విద్యార్థులు, ఉద్యోగులతో పాటు భక్తులు ఇబ్బంది పడుతున్నారు. కొందరు భక్తులు దీని పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నప్పటికీ.. అన్ని అనుమతులు తీసుకొనే షూటింగ్ చేస్తున్నామని మూవీ యూనిట్ చెప్తోంది.

# వరుస సినిమాలతో బిజీగా అనుపమ

కేరళ కుట్టి అనుపమ పరమేశ్వరన్‌కు తెలుగులో ఉన్న ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది. త్వరలోనే టిల్లు స్క్వేర్ సినిమాతో రాబోతుంది ఈ బ్యూటీ. తెలుగు, తమిళ్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉంటుంది అనుపమ. ఉంగరాల కురులతో.. కలువ కళ్లతో యూత్‌ను కట్టిపడేస్తుంది. అటు సినిమాలు చేస్తూనే.. ఇటు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన నెట్టింట తెగ వైరలవుతున్నాయి. అటు సినిమాలు చేస్తూనే.. ఇటు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన నెట్టింట తెగ వైరలవుతున్నాయి. పట్టు చీరలో.. జడలో మల్లెపూలు.. మెడలో తాళి చూపిస్తూ కొన్ని ఫోటోస్ షేర్ చేసింది ఈ కేరళ కుట్టి. దీంతో అనుపమ ఫోటోస్ పై ఫన్నీగా కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.



# బూట్ కట్ బాలరాజుగా సోహైల్

బిగ్ బాస్ రియాలిటీ షోతో గుర్తింపు తెచ్చుకున్న సయ్యద్ సోహైల్, 'బూట్ కట్ బాలరాజు' అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. కోనేటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఫిబ్రవరి 2న ఈ సినిమా విడుదలకు రెడీ అవుతోంది. ఇప్పటికే ఈ మూవీ ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్లు, టీజర్, ప్రమోషనల్ వీడియోలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి. సినిమాపై భారీగా అంచనాలు పెంచాయి. తాజాగా 'బూట్ కట్ బాలరాజు' ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ వేడుకలో కామెడీ బ్రహ్మ బ్రహ్మానందం, మంచు మనోజ్, సందీప్ కిషన్, సాయి రాజేష్, లక్ష్మీ భూపాల్ సహా పలువరు సినీ సెలబ్రిటీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సోహైల్ తన సినిమా గురించి కీలక విషయాలు వెల్లడించాడు. అందరూ తమ సినిమా చూడాలంటూ ఎమోషనల్ అయ్యాడు. ఈ సినిమా కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పాడు. 'మా నాన్న రిటైర్మెంట్ డబ్బులు, నేను సంపాదించిన డబ్బులు, ఇల్లు కొనేందుకు దాచుకున్న డబ్బులు ఈ సినిమా కోసం పెట్టాను. ఈ సినిమా కోసం మా సర్వస్వం ధారపోశాం. సినిమా కోసం అందరిలాగే కష్టపడ్డాం. కొన్ని సార్లు ఏడ్చాం కూడా. నన్ను నేను నిరూపించుకోవాలి అనే కసి ఏర్పడింది' అని సోహైల్ అన్నారు. ఇక తన సినిమా గురించి పెద్ద ఎత్తున ప్రమోషన్ చేయడానికి డబ్బులు లేవని చెప్పిన సోహైల్, ప్రతి ఒక్కరు థియేటర్ కు వెళ్లి చూడాలని కోరారు. స్టేజి మీద మోకాళ్ల మీద కూర్చొని అందరికీ విజ్ఞప్తి చేశారు. 'నా సినిమాను థియేటర్ కు వెళ్లి చూడండి. సినిమా గురించి ఇంత కంటే ఎక్కువ పబ్లిసిటీ చేసుకునేందుకు డబ్బులు లేవు. ఫిబ్రవరి 2న 'బూట్ కట్ బాలరాజు' సినిమా థియేటర్లలోకి వస్తుంది. మీరంతా చూసి ఆశీర్వదించండి' అంటూ కంటతడి పెట్టుకున్నారు సోహైల్. 'బూట్ కట్ బాలరాజు' సినిమాలో సోహైల్ సరసన మేఘ లేఖ హీరోయిన్ గా నటించింది. ఎండీ పాషా ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రంలో సీనియర్ నటి ఇంద్రజ, సునీల్, సిరి హన్మంతు, జబర్దస్త్ రోహిణి, ముక్కు అవినాష్, సద్దాం కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు.



